R.N.I.NO : APTEL16159

# జనసూర్య శ్రీ

janasurya. com

సంపుటి : 2 | సంచిక : 191 | అనంతపురము | సంపాదకులు : ఓగేటి భాస్కర | గురువారం 2 నవంబర్ 2023 | పేజీలు -10 | వెల : 5



# అడుగడుగునా నీరాజనాలు

- హారతుల స్వాగతాలు
- హైదరాబాద్ చేరుకున్న చంద్రబాబు.. అభిమానుల ఘనస్వాగతం
- హైదరాబాద్‌కు చేరుకున్న టీడీపీ అధినేత
- బాబుకు ఆహ్వానం పలికేందుకు బేగంపేట విమానాశ్రయానికి భారీగా తరలివచ్చిన అభిమానులు
- చంద్రబాబు అనుకూల నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లిన వైనం
- మీడియాతో మాట్లాడకుండా తన నివాసానికి బయలుదేరిన టీడీపీ అధినేత
- గురువారం ఏఐజీ ఆసుపత్రిలో బాబుకు వైద్య పరీక్షలు
- చంద్రబాబు రాకతో దద్దరిల్లిన బెజవాడ..
- 'జై చంద్రబాబు, జై తెలుగుదేశం' అంటూ నినాదాలు
- రాత్రి, తెల్లవారుజాము సమయంలో కూడా పెద్ద సంఖ్యలో హాజరైన టీడీపీ శ్రేణులు

హైదరాబాద్

మధ్యంతర బెయిల్‌పై విడుదలైన టీడీపీ అధినేత చంద్రబాబుకు నేడు హైదరాబాద్‌లో ఘన స్వాగతం లభించింది. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న చంద్రబాబు నిన్న రాజమహేంద్రవరం జైలు నుంచి విడుదలయ్యారు. ఈ రోజు ఉదయం ఆయన టీడీపీ పార్టీకార్యకర్తలు, అభిమానుల జయజయధ్వానాల నడుమ ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకున్నారు. సాయంత్రం, చంద్రబాబు గన్నవరం విమానాశ్రయం నుంచి తన కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు బయలుదేరారు. బేగంపేటలో దిగిన ఆయనకు భారీగా -మిగతా3లో

# కోడికత్తి కేసు కొలిక్కి వచ్చేనా?





ఈ కేసులకు సంబంధించి ఎంత మంది నిర్దోషులు నిదితులుగా విచారణ ఎదుర్కుంటున్నారో రోజులు, నెలలు, సంవత్సరాలుగా, జైళ్లలో మగ్గుతున్నారో లెక్కలేదు.

విశాఖపట్టణం

కోడి కత్తి కేసులో న్యాయవిచారణలో జాప్యం కారణంగా ఎందరో ఏ నేరం చేయని వారు సైతం రిమాండ్ లో జైళ్ళలో మగ్గుతున్నారు. విలువైన జీవితాలను కోల్పోతున్నారు. ఈ రోజున దేశంలోని న్యాయస్థానాల్లో లక్షలు కాదు కోట్లలో కేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ కేసులకు సంబంధించి ఎంత మంది నిర్దోషులు నిదితులుగా విచారణ ఎదుర్కుంటున్నారో రోజులు, నెలలు, సంవత్సరాలుగా, జైళ్లలో మగ్గుతున్నారో లెక్కలేదు. ఈ మధ్యనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ న్యాయం పొందడం ఆలస్యం కావడం ఈ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటని అన్నారు. చట్టంలో సంక్లిష్టతలను తొలిగించి, అందరికీ అర్థమయ్యే విధంగా, చట్టాలను ప్రాంతీయ భాషల్లోకి అనువదించడంతో పాటుగా, సులభతర న్యాయం ఈజ్ ఆఫ్ జస్టిస్ లక్ష్యంగా చట్టాలను సవరించ వలసిన అవసరం ఉందని మోడీ అన్నారు. అలాగే,భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ అనేక సందర్భాలలో పెండింగ్ కేసుల విషయంలో విచారం వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో 1970ల నాటి కేసులు కూడా ఇంకా పెండింగ్ లో ఉన్నాయని, జుడిషియల్ క్లాక్ పదేళ్ళు ముందుకు పరుగులు తీయాలని అన్నారు. అయితే, వాస్తవంలో -మిగతా3లో

## ఏపీ ప్రజలది అసాధారణమైన ప్రతిభ

- ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు
- అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన సంకల్పం, దృఢమైన పట్టుదల ఇక్కడి ప్రజల సొంతం



## ఇష్టానుసారం నిర్మాణాలను తొలగిస్తున్నారు



- టీటీడీకి వార్నింగ్ ఇచ్చిన పురందేశ్వరి
- ఇష్టానుసారం మంటపాలను తొలగిస్తున్నారంటూ పురందేశ్వరి మండిపాటు
- 75 ఏళ్లు పూర్తి చేసుకున్న వాటి తొలగింపుకు పురావస్తుశాఖ అనుమతి తప్పనిసరి అని వ్యాఖ్య
- ఇష్టానుసారం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక

తిరుపతి

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)పై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మండిపడ్డారు. ఇష్టానుసారం నిర్మాణాలను తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో తిరుమలలోని పార్వేటి మంటపాన్ని తొలగించి యథావిధిగా నిర్మిస్తామని చెప్పారని... ఆ తర్వాత ఇష్టానుసారంగా చేశారని -మిగతా3లో

# వై.వి.మల్లారెడ్డికి వై.ఎస్.ఆర్ జీవిత సాఫల్య పురష్కారం



## వ్యవసాయ కృషీ వలునికి దక్కిన గౌరవం

అనంతపురం, నవంబర్ 01 :

నిత్యం దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమలో మెట్ట వ్యవసాయంలో రైతులుకు మేలు చేయడం కోసం నాలుగు దశాబ్ధాలుగా కృషి చేస్తున్న డాక్టర్ యర్రగొండ వెంకట మల్లారెడ్డికి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్ జీవిత సాఫల్య పురష్కారాన్ని విజయవాడలో బుధవారం అందజేసింది. రాష్ట్రంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందిస్తున్న వారికి ప్రభుత్వ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో భాగంగా 2023 వ సంవత్సరంలో మెట్ట వ్యవసాయ రంగంలో విశేషంగా కృషి చేస్తున్నందుకు మల్లారెడ్డికి పురష్కారంతో సత్కరించింది. విజయవాడలో ఎ కన్వెన్షన్ హాలులో బుధవారం జరిగిన పురష్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం నీరుకుంట్లపల్లి గ్రామంలో వెంకటమ్మ, యర్రగొండ హరినారాయణరెడ్డి దంపతులకు 1954 లో జన్మించిన మల్లారెడ్డి 1974లో ఆర్డిటీ సంస్థలో చేరి విన్సెంట్ ఫెర్రర్ ద్వారా ప్రేరణ పొంది మెట్ట రైతుల పురోభివృద్ధికి పాటుపడేందుకు సిద్ధమయ్యారు. అతి తక్కువ వయసులోనే ఆ సంస్థలో డైరెక్టరుగా నియమితులయ్యారు. ఒకవైపు సంస్థ ద్వారా పేద ప్రజలకు -మిగతా2లో

# కమ్మని రాజకీయ పలుకుల ఓ కాషాయ ధారి...నీ దారెటు?

పామిడి మండలం లో కనీసం నాలుగు పంచాయతీల్లో కూడా సరిగా పట్టులేని నీ రాజకీయ పుట్టు !

అంతా ధనలక్ష్మి మహిమే అయితే ఎలా?

నీ సొంత బలం ఎంత?

కాంగ్రెస్ తో మొదలు పెట్టి,వైఎస్సార్ లోహల్చల్ చేసి,జనసేన లో బంగపడి టీడీపీ లో పాగా వేద్దామనుకొంటున్నావా?

అయితే బస్సుయాత్ర లో నీ స్తానమెక్కడ?

'గాలి'వాటం తో వచ్చిన నీ బలమెంత?




**అనంతపురం బ్యూరో నవంబర్ 1 (జనసూర్య శ్రీ):** నీవెవరో నీ నీజన్మం ఏదో నిజం తెలుసుకో జీవ" అంటూ ఆనాడే కాలజ్ఞానం రాసిన పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి చెప్పిన నిజం తెలుసుకోకుండా నిత్యం కాషాయం ధరిస్తూ తుచ్ఛమైన రాజకీయ పదవుల కోసం ఆరాటపడుతూ తెదేపాలో సీనియర్ నాయకులను మించిన సీనియర్ నాయకుడి లా చలామణి అవుతున్న ఓ మహనీయుని బాగోతం. ఇప్పటికిప్పుడే రాజకీయంగా అత్యున్నత స్థాయికి పోవాలని పేద ప్రజలకు అత్యాశ చూపుతూ,చోటా మోట నాయకులను వెంట తిప్పుకుంటూ ప్రజలను తప్పు త్రోవ పట్టించడం ఇంకెన్నాళ్లు? గత నాలుగు ఏళ్ళుగా గుంతకల్ నియోజవర్గం తెలుగుదేశం పార్టీలో అధిపత్య ఫోరు సాగుతోంది. ప్రతి నాయకుడు నేనే ఎమ్మెల్యే అభ్యర్థి, అని చెప్పుకుంటూ పార్టీకి కన్నాలు వేసుకుంటూ అధిష్టానం దృష్టి తమ వైపు సారించేలా వ్యూహాలు చేస్తున్నారు. అందులో ఒక స్వల్ప ఓటుబ్యాంకు ఉన్న నాయకుడు నేనే టిడిపి సీనియర్ నేత అని బహిరంగంగా చెప్పుకుంటూ అడపాడపా కార్యక్రమాలు చేస్తున్నాడు. ఆయన గత చరిత్ర చూస్తే ఒకప్పుడు కాంగ్రెస్, అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్, జనసేన పార్టీలలో టికెట్ ఆశించి బంగపడి చివరికి టిడిపిలో పాగా వేసినట్లు చలామని అవుతున్నాడు. అప్పట్లో రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పుడు ప్రజలకు ఏదో మంచి చేస్తున్నట్లు సొంత నిధులు హెచ్చించి తూతూ మంత్రంగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి సాయం, త్రాగునీటి సమస్య తీరుస్తానని చెప్పి కొన్నిచోట్ల ట్యాంకర్ ద్వారా నీరు పంపిణీ, అంబులెన్స్లు, ఫ్రీజర్ బాక్స్ లు, అన్నదానం, లాంటి ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు అంకురార్పణ చేసి, కొద్ది కాలం కొనసాగించి ఆపేశారు. రాజకీయంగా లబ్ది చేకూరే అవకాశం లేదనుకున్నారో ఏమో సేవా కార్యక్రమాలు ఆపేసారని ప్రజలు అనుకుంటున్నారు.

## మరాఠా రిజర్వేషన్‌కు అనుకూలమే

- మరాఠా ప్రజలు సంయమనం పాటించాలి
- రిజర్వేషన్లు కల్పించడానికి చట్టపరమైన విధానాలు పాటించడానికి ప్రభుత్వానికి సమయం అవసరం
- మరాఠా రిజర్వేషన్లపై మహారాష్ట్రంలో కొద్ది రోజులుగా ఆందోళనలు
- సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో అఖిలపక్ష భేటీ

2



# వాహనదారులూ బీ అలర్ట్ కొంపముంచుతోంది అదే!

ప్రతీ రోజు దేశం నలుమూలల్లో చోటుచేసుకునే అనేక వాహన ప్రమాదాలు వెన్నులో వణుకు పుట్టిస్తూ ఉంటాయి. స్వయం కృతాపరాధంతో ప్రాణాలను పోగొట్టుకుంటున్న సంఘటనలు కలిచి వేస్తాయి. డ్రైవింగ్‌పై క్రేజ్ తో స్పీడ్‌గా వెళ్లడం థ్రిల్ కావచ్చు, కానీ అది ప్రమాదకరం. మన ప్రాణాలకే కాదు ఇతరులకు కూడా. గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూసే ఓపిక లేకపోవడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు స్మార్ట్‌ఫోన్‌లు ఉపయోగించడం ఈ రోజుల్లో సాధారణమై పోయింది. "స్పీడ్ థ్రిల్స్.. బట్ కిల్స్" అనే మాటల్ని తాజా ప్రభుత్వ ఒక సంచలన నివేదిక మరోసారి గుర్తు చేసింది.

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన "భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు 2022" నివేదిక ప్రకారం, భారతదేశంలో గత సంవత్సరం రోడ్డు ప్రమాదాలు 12 శాతం పెరిగాయి. రోడ్డు ప్రమాదాలకు అత్యంత ప్రమాదకరమైన సంవత్సరంగా 2022 నిలిచింది. ప్రతీ పది లక్షల జనాభాకు 122 మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారు. 1970 నుంచి ఇదే అత్యధిక రేటు దేశవ్యాప్తంగా ప్రమాదాలు , మరణాల వెనుక అతివేగం ప్రధాన కారణాలలో ఒకటిగా తేలింది. 2022లో 11.9శాతం పెరిగి 4,లక్షల 61వేల 312 రోడ్డు ప్రమాదాలు నమోదు కాగా 2021లో వీటి సంఖ్య 4 లక్షల 12వేల 432గా ఉంది. 1 లక్షా 68వేల 491 మంది ప్రాణాలు కోల్పోయారు. 4 లక్షల 43వేల 366 మంది గాయపడ్డారు. గత ఏడాదితో పోలిస్తే మరణాలు 9.4 శాతం ఎగిసి క్షతగాత్రుల సంఖ్య 15.3శాతం పెరిగింది.

2022లో 3.3 లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలకు దారితీసిన కారణాల్లో అతివేగంతో పాటు, ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు ఉన్నాయని నివేదిక పేర్కొంది. 2022లో, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు, అతివేగం కారణంగా 71.2 శాతం మంది మరణించారు, ఆ తర్వాత స్థానం రాంగ్ సైడ్ డ్రైవింగ్‌ది (5.4శాతం) అని నివేదిక పేర్కొంది. ఇక మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల దాదాపు 10వేల ప్రమాదాలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.అంతేకాదు రెడ్‌సిగ్నల్ జంప్ వల్ల యాక్సిడెంట్లు గణనీయంగా పెరిగాయి. 2021లో ఇవి 2,203గా ఉంటే 2022లో 82.55 శాతం పెరిగి 4,021 ప్రమాదాలు నమోదైనాయి. 2022లో హెల్మెట్ ధరించని బైక్ ప్రమాదాల్లో 50వేల మంది మరణించారు. వీరిలో 71.3 శాతం మంది ( 35,692) డ్రైవర్లు, 14,337 (28.7శాతం) వెనుక కూర్చున్న వారు అని నివేదిక పేర్కొంది.



# వై.వి.మల్లారెడ్డికి వై.ఎస్.ఆర్ జీవిత సాఫల్య పురష్కారం


-మొదటి పేజి తరువాయి

మెరుగైన సేవలను అందించే కార్యక్రమాల్లో పాల్గొంటూనే శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో హ్యూమన్ రిసోర్సు డెవలప్మెంట్ లో పిహెచ్‌డి, ఇంగ్లండ్‌లో ఎం.బి.ఏ పూర్తి చేశారు. ఫుల్బ్రైట్ స్కాలరగా అమెరికాలో వర్షాభావ వ్యవసాయంపై ఆరు నెలలు పాటు పరిశోధనలు చేశారు.

1998లో సంస్థకి డైరెక్టర్ గా నియమితులు అయ్యి దాని ద్వారా వర్షాభావ ప్రాంతాల్లో మెట్ట వ్యవసాయం, ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పనపై కృషి చేస్తున్నారు.

వారు లోతైన అవగాహనతో, సామాజిక స్పృహతో, తన అనుభావాన్ని రంగరించి సామాన్యులకు సైతం అర్థమైయే రితిలో "అనంత ప్రస్థానం" అనే పుస్తకము వ్రాసినారు. దానిలో ఉమ్మడి అనంతపురము జిల్లా సామాజిక, ఆర్థిక, భౌగోళిక మరియు రాజకీయ అంశములను నిశితంగా స్పష్టంగా వివరిస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి ఆచరనాత్మకమైన సూచనలు చేసారు.

అలాగే ఇతర పరిశోధకులతో కలిసి "%జశ్రీఱఎఖ్వ-ఱతీశీబస్త్రష్ట్ =వంఱశ్రీఱవఅఎవ ఱఅ జుఖ్‌తీవఎవ జుఅజఱతీశీఅఎవత్‌ం%" అనే పరిశోధనాత్మక గ్రంధాన్ని కూడా వ్రాసారు. డా. మల్లారెడ్డి నాయకత్వంలో ఎకాలజీ సెంటరు అమలు పరచిన గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు సృజనాత్మకంగా, పేద రైతుల, రైతు కూలీల ఆదాయ భద్రత కొత్త ఒరవడి కలిగియుండి, చాలా ప్రభుత్వ విధానాలను గ్రామీణ పేదలకు మరియు నిత్యం కరువులకు గురయ్యే వర్షధార వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి దోహదం చేనాయి. అనంతపురము జిల్లాలో "అనంత జలవలయం" ఏర్పాటు చేయాలని గత 30 సంవత్సరాలుగా డా. మల్లా రెడ్డి తీవ్రంగా కృషి చేస్తున్నారు. అనంతపురము జిల్లాలో ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి చరువును అనుసంధానం చేసి, నదీ జలాలతో నింపితే ఆ చెరువులు ఆయా గ్రామాలకు బహుళార్ధక ప్రాజెక్టులుగా ఉపయోగపడి వ్యవసాయాన్ని, పర్యావరణాన్ని మరియు గ్రామీణజీవనోపాధులని సుస్థిరం చేస్తాయి. హంద్రీ నీవా, తుంగభద్ర ప్రాజెక్ట జలాలతో చరువులను నింపడం మొదలు కావడంతో తన కల కొంత వరకు సాకారం అయిందని మల్లారెడ్డిగారు భావిస్తున్నారు.




**అనేక అవార్డులు పురష్కారాలు**

నాలుగు దశాబ్ధాలుగా మల్లారెడ్డి చేస్తున్న సేవలకు అనేక అంతరజాటీయ అవార్డులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పురస్కారాలాను అందుకున్నారు. ప్రస్తుతం మల్లారెడ్డి గారు ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చర్ మిషన్ సభ్యులుగా వున్నారు. అంతకమునుపు 2004లో రైతు ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జయతీ ఘోష్ కమిటీలో సభ్యులుగా వున్నారు.

**అందుకున్న కొన్ని అవార్డులు..:**

1.కేంద్ర జలవనరుల విభాగం నుంచి ఉత్తమ ఎన్జీవో బహుమతి
2.ఎఫ్ఐసిసిఐ నుంచి జాతీయ స్థాయి సుస్థిర వ్యవసాయం అవార్డు
3.మహీంద్ర అండ్ మహీంద్ర నుంచి కృషి సహయోగ్ సమ్మాన్ అవార్డు
4.రైతు నేస్తం ఫౌండేషన్ నుంచి రైతు నేస్టం అవార్డు
5.శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అవార్డు
6.ఎన్జీరంగ కిసాన్ సేవా సమితి నుంచి జీవన సాఫల్య పురష్కారం.
7.రాష్ట్ర ప్రభుత్వం నుంచి జలమిత్ర అవార్డు
8.రాష్ట్ర ప్రభుత్వం నుంచే బయోడైవర్శిటీ కన్జర్వర్ అవార్డు
9.అనంత ఆణిముత్యాలు అవార్డు.

## బీజేపీలో చేరిన మునుగోడు నేత చలమల కృష్ణారెడ్డి

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కిషన్ రెడ్డి**

**మునుగోడు నుంచి కాంగ్రెస్ తనకు టిక్కెట్ ఇవ్వకపోవడంతో బీజేపీలో చేరిక**

**జనసేనతో సీట్ల సర్దుబాటుపై చర్చ సాగుతోందన్న కిషన్ రెడ్డి**



కాంగ్రెస్ పార్టీలో మునుగోడు టిక్కెట్‌ను ఆశించి భంగపడిన చలమల కృష్ణారెడ్డి బుధవారం బీజేపీలో చేరారు. కేంద్రమంత్రి, పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో ఆయన బీజేపీ కండువా కప్పుకున్నారు. మునుగోడు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయాలని చలమల భావించారు. కానీ బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి టిక్కెట్ దక్కింది. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. తన అనుచరులతో భేటీ అయ్యారు. అనంతరం నేడు బీజేపీలో చేరారు. ఈ రోజు పలువురు నేతలు బీజేపీలో చేరారు. చలమల కృష్ణారెడ్డితో పాటు బోథ్ టిక్కెట్ ఆశిస్తున్న రాథోడ్ బాపురావు, ఎల్లారెడ్డి టిక్కెట్ ఆశిస్తున్న సుభాష్ కూడా బీజేపీలో చేరారు.

**వ్యక్తిగత అవసరాల కోసం వెళ్లేవారు అవసరం లేదు**

పలువురు నేతలు బీజేపీని వీడటంపై కిషన్ రెడ్డి స్పందించారు. వ్యక్తిగత అవసరాల కోసం వెళ్లేవారు తమకు అవసరం లేదని మండిపడ్డారు. పార్టీని వదిలి వెళ్లేవారితో తమకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. జనసేనతో సీట్ల సర్దుబాటుపై చర్చ సాగుతోందన్నారు. మూడో విడత జాబితాను ఈ రోజు సాయంత్రం విడుదల చేస్తామన్నారు.

# ఆ అధికారం ఎథిక్స్ కమిటీకి లేదు



**న్యూఢిల్లీ:** పార్లమెంటులో ప్రశ్నలు అడగటానికి డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా.. తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ నైతిక విలువల కమిటీకి నేరపూరిత ఆరోపణలను పరిశీలించే అధికారాలు లేవని ఆరోపించారు. ఈ మేరకు ఆమె కమిటీకి బుధవారం ఓ లేఖ రాశారు. కాగా ఎథిక్స్ కమిటీ ముందు హాజరయ్యేందుకు మహువా సిద్ధమైన విషయం తెలిసిందే. అయితే కమిటీ ముందు హాజరయ్యే ఒకరోజు ముందు ఆమె లేఖ రాయడం ప్రాధాన్యత సంతరించుకుంది. 'తనకు జారీ చేసిన సమన్లను మీడియాకు విడుదల చేయడం సరైందని ఎథిక్స్ కమిటీ భావించినం దున.. గురువారం విచారణను ఎదుర్కొనే ముందు నా లేఖను సైతం విడుదల చేయడం ముఖ్యమని భావిస్తున్నాను' అని ఆమె చెప్పారు.

**ప్యానల్‌కు క్రిమినల్ అధికార పరిధి లేదు**

కమిటీ చైర్‌పర్సన్ వినోద్ కుమార్ సోంకర్‌కు రాసిన లేఖలో.. తనపై వచ్చిన నేరాపూరిత ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సరైన వేదికేనా? అని మహువా ప్రశ్నించారు. పార్లమెంటరీ కమిటీలకు నేరారోపణలను విచారించే క్రిమినల్ అధికార పరిధి లేదని పేర్కొన్నారు. చట్టపరమైన దర్యాప్తు సంస్థలు మాత్రమే ఇటువంటి కేసులో విచారించవచ్చునని చెప్పారు. దేశ రాజ్యాంగ నిర్మాతలు పార్లమెంటరీ కమిటీల దుర్వినియోగాన్ని నిరోధించే లక్ష్యంతో ఇలాంటి ఏర్పాట్లు చేశారని మోయిత్రా తెలిపారు.

**హీరానందానీని కూడా విచారణకు పిలవాలి**

వ్యాపారవేత్త దర్శన్ హీరానందానిని ప్రశ్నించేందుకు అనుమతించాలని మోయిత్రా డిమాండ్ చేశారు. కాగా పార్లమెంట్‌లో అడిగేందుకు తన నుంచి ప్రశ్నలు స్వీకరించినట్లు దర్శన్ ఆరోపిస్తున్నారు. అంతేగాక దుబాయ్ నుంచి ప్రశ్నలు పోస్టు చేసేందుకు ఆమె పార్లమెంట్ లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్‌కు వాడినట్లు తెలిపారు. ?కాగా అదానీ గ్రూప్‌ను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని లక్ష్యంగా చేసుకునేలా పార్లమెంటులో ప్రశ్నలు అడిగేందుకు మోయితా? వ్యాపారవేత్త దర్శన్ హీరానందానీ నుంచి డబ్బులు తీసుకున్నారంటూ బీజేపీ ఎంపీ నిషికాంత్ దుబే ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాయగా.. నైతిక విలువలపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ విచారణ చేపట్టింది. ఈ కేసులో నవంబర్ రెండున మహువా లోక్‌సభ ఎథిక్స్ ముందు విచారణకు హాజరై తన వాంగ్మూలాన్ని ఇవ్వనున్నారు. ఈ కేసులో నిషికాంత్ దూబే, న్యాయవాది జై అనంత్ దేహాద్రాయ్‌లు ఇప్పటికే కమిటీ ముందు హాజరై.. తమ వాంగ్మూలాలను నమోదు చేశారు.

## మరాఠా రిజర్వేషన్‌కు అనుకూలమే



**ముంబయి:** సీఎం ఏక్‌నాథ్ షిండే స్పష్టం చేశారు. మరాఠా ప్రజలు సంయమనం పాటించాలని కోరారు. రిజర్వేషన్లు కల్పించడానికి చట్టపరమైన విధానాలు పాటించడానికి ప్రభుత్వానికి సమయం అవసరమని చెప్పారు. మరాఠా రిజర్వేషన్లపై కొనసాగుతున్న ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో నేడు రాష్ట్రంలో సీఎం ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో అఖిలపక్ష భేటీ జరిగింది. మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనకారుడు మనోజ్ జరాండే నిరవధిక నిరాహార దీక్షను విరమించాలని అఖిలపక్ష నేతలు కోరారు. రాష్ట్రంలో శాంతియుత పరిస్థితులు నెలకొనాలను ఆకాంక్షించారు. ఈ అఖిలపక్ష భేటీలో డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీ నేత శరద్ పవార్, శివసేన(యూబీటీ) నాయకుడు అనిల్ పరాబ్, శాసనసభా ప్రతిపక్ష నేత విజయ్ వాడెట్టివార్ తదితరులు పాల్గొన్నారు. మరాఠా రిజర్వేషన్లపై మహా రాష్ట్రంలో కొద్ది రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో చాలాచోట్లు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఐదు మరాఠా జిల్లాల్లో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. ప్రభుత్వ బస్సులను రద్దు చేశారు. ఆందోళనలు వ్యాప్తి చెందకుండా ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేశారు. బుధవారం నుంచి దీక్షను మరింత తీవ్రతరం చేస్తామని నిరవధిక నిరాహార దీక్ష చేపడుతున్న మనోజ్ జరాండే హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష భేటీ నిర్వహించింది. మరాఠా రిజర్వేషన్లపై మంగళవారం తీవ్రస్థాయికి చేరాయి. ముంబయి-బెంగళూరు జాతీయ రహదారిని ఆందోళనకారులు అడ్డగించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో రైలు పట్టాలను దిగ్బంధించారు. పట్టాలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అంతకుముందు, మరాఠా రిజర్వేషన్‌లకు మద్దతు కోరుతూ నిరసనకారులు ఎమ్మెల్యేల ఇళ్లకు నిప్పు పెట్టారు.

## దేశంలో మద్యం రాజధాని ఏది?



భారతదేశం భిన్నత్వం కలిగిన దేశం. దేశంలోని ప్రతీ నగరానికి తనదైన కథ ఉంటుంది. కొన్ని నగరాలు అక్కడి ఆహారానికి ప్రసిద్ధి చెందగా, మరికొన్ని సాంస్కృతిక వారసత్వానికి పెట్టిందిపేరుగా నిలిచాయి. దేశంలోని ఏ నగరానికి వెళ్లినా అక్కడ ఏదో ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. అయితే మన దేశంలో 'వైన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా' అని పిలిచే ఒక నగరం ఉందనే సంగతి మీకు తెలుసా? మహారాష్ట్రలోని నాసిక్ నగరాన్ని 'వైన్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా' అని పిలుస్తారు. అంటే భారతదేశ మద్యం రాజధాని. భారతదేశంలో ఉత్పత్తి అయ్యే మద్యంలో ఎక్కువ భాగం ఈ నగరంలోనే తయారవుతుంది. ఈ నగరంలో 52 వైన్ ప్లాట్లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో 18 వేల ఎకరాల్లో ద్రాక్షసాగు చేస్తున్నారు. దీనిలో అధిక భాగం వైన్ తయారీకి ఉపయుక్తమవుతుంది. నాసిక్‌లోని నేల రెడ్ లేటరైట్ రకానికి చెందినది. అంతే కాదు ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ ఎంతో మెరుగ్గా ఉంది. ద్రాక్ష సాగుకు అవసరమైన నీటి పరిమాణం. మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ కారణంగా, ఇక్కడ ద్రాక్ష విరగకాస్తుంది. ఒక నివేదిక ప్రకారం ఈ నగరంలో ప్రతి సంవత్సరం 20 టన్నులకు పైగా ద్రాక్ష ఉత్పత్తి జరుగుతుంది.

## ఏపీ ప్రజలది అసాధారణమైన ప్రతిభ




**ఢిల్లీ:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఉదయం సోషల్ మీడియాలో ట్వీట్ చేశారాయన. ఏపీ ప్రజలు చైతన్యవంతులంటూ ట్వీట్ చేశారాయన. అంతేకాదు అసాధారణమైన ప్రతిభ, అచంచలమైన సంకల్పం, దృఢమైన పట్టుదల ఇక్కడి ప్రజల సొంతమంటూ ప్రధాని తన సందేశంలో కొనియాడారు. ఏపీ ప్రజల శ్రేయస్సు కోసం, విజయం కోసం నిరంతరం తాను ప్రార్థిస్తానంటూ ప్రధాని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## చంద్రబాబుతో కలిసి అడుగు వేయడానికి సిద్ధంగా ఉన్నాం: కె.రాఘవేంద్రరావు

**చంద్రబాబు జైలు నుంచి బయటకు రావడంపై రాఘవేంద్రరావు ఆనందం**

**కోట్ల మంది ప్రార్థనలతో బయటకు వచ్చారన్న దర్శకేంద్రుడు**

**బాబుకు భగవంతుడు మంచి ఆరోగ్యం, ఆయుష్షును ఇవ్వాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య**



రాజమండ్రి జైలు నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ పై విడుదల అవ్వడంపై ప్రముఖ సినీ దర్శకుడు రాఘవేంద్రరావు సంతోషం వ్యక్తం చేశారు. కొన్ని కోట్ల మంది ప్రజల గుడ్ విషెస్, ప్రేయర్స్ తో చంద్రబాబు బయటకు రావడం సంతోషంగా ఉందని అన్నారు. మీకు భగవంతుడు మంచి ఆరోగ్యం, ఆయుష్షును ఇవ్వాలని కోరుకుంటు న్నానని చెప్పారు. కొత్త ఉత్సాహంతో మీతో కలిసి అడుగులు వేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు.

## అసదుద్దీన్ సహా పలువురు నేతల ఫోన్ హ్యాకింగ్ ఆరోపణలు



ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతల ఫోన్ హ్యాకింగ్‌పై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ సహా పలువురు నేతలు తమ ఐఫోన్లు హ్యాకింగ్‌కు గురైనట్లు ఆరోపించారు. పలువురు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు, నేతల ఐఫోన్లకు యాపిల్ నుంచి ఒకేసారి హ్యాకింగ్ అలర్ట్ సందేశాలు రావడం సంచలనంగా మారింది. కేంద్రంపై విపక్షాలు ఆరోపణలు గుప్పించాయి. వారి ఆరోపణలను పీయూష్ గోయల్ ఖండించారు. విపక్ష నేతలను ఎవరో ప్రాంక్ చేసి ఉండొచ్చని నేను అనుకుంటున్నాను... దానిపై వారు ఫిర్యాదు చేస్తే, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కాగా, 'ప్రభుత్వ మద్దతున్న హ్యాకర్ల నుంచి మీ ఐఫోన్‌కు హ్యాకింగ్ ముప్పు ఉంది. మీ యాపిల్ ఐడీ ద్వారానే మీ ఫోన్‌ను టార్గెట్ చేసే అవకాశం ఉన్నదని యాపిల్ భావిస్తోంది. మీ ఫోన్లు హ్యాక్ అయితే సున్నితమైన డేటా, కమ్యూనికేషన్లను తస్కరించే ప్రమాదం ఉంది. కెమెరా, మైక్రోఫోన్లను యాక్సెస్ తీసుకొంటుంది. ఇది హెచ్చరిక నకిలీ కూడా కావొచ్చు. అయినప్పటికీ దీన్ని సీరియస్‌గా తీసుకోండి' అని అలర్ట్ వచ్చింది.

# సామాజిక న్యాయానికి ప్రభుత్వం పెద్దపీట

-మొదటి పేజీ తరువాయి

ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మనం జరుపుకుంటున్నాం. మన రాష్ట్రాన్ని వివిధ రంగాల్లో దశాబ్దాలుగా సుసంపన్నం చేసిన మహనీయులను గౌరవిస్తూ వైయస్ఆర్ అవార్డులతో సత్కరించే ఈ సంప్రదాయం మూడు సంవత్సరాలుగా చేస్తున్నాం. మన సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తూ వివిధ రంగాల్లో ఆకాశమంత ఎదిగినా సామాన్యులుగానే ఒదిగి ఉన్న అసామాన్యులకు ఇస్తున్న అవార్డులు ఇవి. ఈ సంవత్సరం 27 మందికి వైయస్ఆర్ అవార్డులతో సత్కరిస్తున్నాం. ఇందులో నలుగురికి అచీవ్‌మెంట్, 23 మందికి లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు ప్రదానం చేస్తున్నాం. తెలుగుతనానికి, తెలుగు మాటకు, తెలుగు వాడి గుండె ధైర్యానికి మన పల్లెలు, మన పేదలు, మన రైతుల మీద మమకారానికి, మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం డాక్టర్ వైయస్ఆర్ గారి పేరిట ఏటా రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత అవార్డులు ప్రదానం చేస్తుంది. డాక్టర్ వైయస్ఆర్ గారి హయాంలో వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం ఇలా ఏ రంగాన్ని తీసుకన్నా అంతకు ముందున్న చరిత్ర గతిని మారుస్తూ ఎన్నో ముందడుగులు పడిన పరిస్థితులు మనమంతా చూసినవే. ఇలాంటి రంగాల్లోనే మన వ్యవసాయానికి, మన చేనేతకు, మన తప్పెటగుళ్లకు, మన జానపదానికి, మన రంగస్థలానికి, మన అభ్యుదయ



వాదానికి, మన హేతు వాదానికి... సాటి మనుషులకు చేస్తున్న సేవలకు ఇలా పలు రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న గొప్ప వ్యక్తులకు ఈ ఏడాది అవార్డుల్లో చోటు దక్కింది. ఈ అవార్డులు అందుకుంటున్నవారు అంతా కూడా తమ రంగాల్లో వారి జీవితాన్ని అర్పించిన వారు, మన వారసత్వాన్నితమ భుజాల మీద మోసిన వారు. వీరంతా మన జాతి సంపద. ఈరోజు సమాజం ఇచ్చిన గుర్తింపు ఆధారంగా ప్రదానం చేస్తున్న ఈ అత్యున్నత అవార్డుల్లో చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ఈ మూడు సంవత్సరాల్లో సామాజిక న్యాయం సంపూర్ణంగా వర్ధిల్లిందని సీఎం పేర్కొన్నారు.

# అడుగడుగునా నీరాజనాలు..

-మొదటి పేజీ తరువాయి

తరలివచ్చిన టీడీపీ శ్రేణులు, అభిమానులు, ఐటీ ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. నినాదాలతో ఆ ప్రాంతమంతా హెూరెత్తించారు.
షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలైన నేపథ్యంలో చంద్రబాబు కారులోంచే తనను చూసేందుకు వచ్చిన వారికి అభివాదం చేశారు. మీడియాతో మాట్లాడకుండానే ఆయన వెళ్లిపోయారు. టీడీపీ శ్రేణులు, అభిమానులు వేలాది మంది ఆయన కారును అనుసరించారు. ఈ సందర్భంగా అనేక మంది బేగంపేట, జూబ్లీహిల్స్ రహదారులకు ఇరువైపులా నిలబడి చంద్రబాబుకు ఆహ్వానం పలికేందుకు సిద్ధమయ్యారు. గురువారం ఉదయం నగరంలోని ఏఐజీ ఆసుపత్రిలో చంద్రబాబుకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

**బెంజిసర్కిల్‌లో అపూర్వ స్వాగతం**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్‌పై విడుదలైన చంద్రబాబుకు టీడీపీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. రాజమండ్రి నుంచి ఉండవల్లి చేరుకునే క్రమంలో అడుగడుగునా నీరాజనాలు పలికారు. ముఖ్యంగా విజయవాడలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. రాత్రి 3.30 గంటల సమయంలో ఆయన కాన్వాయ్ రామవరప్పాడు మీదుగా విజయవాడ నగరంలోకి ప్రవేశించింది. అప్పటికే ఎదురుచూ



స్తున్న అభిమానులు ఆయనను చూడగానే ఒక్కసారిగా కేరింతలు కొడుతూ రోడ్లపైకి వచ్చారు. 'జై చంద్రబాబు, జై తెలుగుదేశం' అంటూ నినాదాలతో మారుమోగించారు. విజయవాడ నిర్మలా కాన్వెంట్, బెంజి సర్కిల్ పరిసరాలు జైచంద్రబాబు నినాదాలతో దద్దరిల్లాయి. కనకదుర్గ వారధి, తాడేపల్లి, ఉండవల్లి సెంటర్లలో చంద్రబాబు రాకకోసం జనం గంటల తరబడి ఎదురుచూశారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా తెల్లవారుజామున సైతం విజయవాడ నగర ప్రజలు చంద్రబాబును చూసేందుకు గంటల తరబడి నిరీక్షించారు.

**బెంజిసర్కిల్ వద్ద అపూర్వస్వాగతం**

తెల్లవారుజామున 4.45 గంటలకు విజయవాడ నగరంలోని బెంజిసర్కిల్‌కు చేరుకున్న చంద్రబాబునాయుడు కాన్వాయ్‌కి అపూర్వస్వాగతం లభించింది. విజయవాడ నగరానికి చెందిన వేలాదిమంది మహిళలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. పెల్లుబుకిన ఆనందంతో మహిళలు హారతులు ఇచ్చారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గద్దె అనురాధ, నెట్టెం రఘురామ్, నక్కా ఆనంద్ బాబు, దేవినేని ఉమ, తంగిరాల సౌమ్య, ఆచంట సునీత, నాగుల్ మీరా, కేశినేని చిన్ని, ఇతర ముఖ్యనేతలు అధినేతకు ఘనస్వాగతం పలికారు. కాగా మంగళవారం సాయంత్రం 4.15 గంటల సమయంలో రాజమండ్రి నుండి చంద్రబాబు బయలుదేరారు. అభిమానుల తాకిడి ప్రభావంతో ఆయన సుదీర్ఘ నిర్విరామ ప్రయాణం చేయాల్సి వచ్చింది. మధ్యంతర బెయిల్‌కు సంబంధించి కోర్టు నిబంధనలకు లోబడి చంద్రబాబు కారు లోపల నుంచే అభిమానులకు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. బెంజిసర్కిల్ నుంచి కనకదుర్గ వారధివైపు వెళ్లాల్సిన కాన్వాయ్‌ను పోలీసులు బందరురోడ్డు, ఫైర్ స్టేషన్, వినాయకుడి గుడి, ప్రకాశం బ్యారేజి మీదుగా ఉండవల్లి వెళ్లేవిధంగా దారిమళ్లించారు.

# కోడికత్తి కేసు కొలిక్కి వచ్చేనా

-మొదటి పేజీ తరువాయి

ఏం జరుగుతోందో జుడిషియల్ క్లాక్ ఎంత వేగంగా కదులుతుందో, చూస్తూనే ఉన్నాం. అది కూడా ఎక్కడో కాదు. మన ఆంధ్ర ప్రదేశ్ లోనే చూస్తున్నాం. 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రెండు కీలక నేరాలు తెరపై కొచ్చాయి. అందులో ఇకటి అప్పటి విపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై విశాఖ ఎయిర్ పోర్టులో జరిగిన 'కోడికత్తి' దాడి కేసు రెండోది అదే జగన్ రెడ్డి బాబాయ్, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి మర్డర్ కేసు. ఈ రెండు కేసులు కూడా రాజకీయాలతో ముడి పడినవే. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసినవే. అయినా ఈ కేసుల్లో ఇంతవరకు దోషులెవరో తేలలేదు. నిజానికి, బాబాయ్ మర్డర్ కేసుతో పోలిస్తే, కోడి కత్తి కేసు చాలా చాలా చిన్న కేసు. అయినా, బాబాబ్ మర్డర్ కేసులో ఎనిమిదవ నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ, వైఎస్ అవినాష్ రెడ్డికి న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది, అదే కేసులో ఏడవ నిందితుడు,అవినాష్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి న్యాయస్థానం హెల్త్ గ్రౌండ్ పై బెయిల్ మంజూరు చేసింది. ఆయన విడుదలయ్యారు. వివేకా హత్య కేసుతో పోలిస్తే, కోడికత్తి కేసు చాలా చిన్న కేసు. కాదు కాదు వివేకా హత్య కేసుతో పోలిస్తు కోడికత్తి కేసు అసలు కేసే కాదు. అయినా ఐదేళ్ళ క్రితం వైజాగ్ విమానాశ్రయంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై దాడికి పాల్పడ్డ నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ కు మాత్రం ఇంతవరకు బెయిల్ రాలేదు. దీంతో దాదాపు ఐదేళ్లుగా బెయిల్ లేకుండా అతను జైల్లోనే మగ్గిపోతున్నారు. ఇదెక్కడి న్యాయం? కానీ న్యాయశాస్త్ర మూల సూత్రం, (జస్టిస్ డిలేడ్ ఈజ్ జస్టిస్ డెనీడ్)కు మాత్రం ఈ జాప్యం పూర్తిగా విరుద్ధం. ఇక్కడ ఇంకో దుర్మార్గం, మహా దుర్మార్గం ఇంకొకటుంది. ఈ కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కసారి కోర్టుకు హాజరై వాంగ్మూలం ఇస్తే సరిపోతుందని, కానీ జగన్ రెడ్డి ముందుకు రాకపోవడంతో శ్రీనుకు బెయిల్ రావడం లేదని అతని కుటుంబం, లాయర్ ఆరోపిస్తున్నారు. అవును ముఖ్యమంత్రి చాలా బిజీగా ఉంటారు, కానీ, ఎక్కడో ఇంగ్లాండ్ లో చదువుకుంటున్న తమ బిడ్డలను చూసోచ్చేందుకు.. అక్కడ జరిగే వేడుకల్లో పాల్గొని వారితో ఆనందం పంచుకునేందుకు సమయం చిక్కిన ముఖ్యమంత్రికి, పక్కనే ఉన్న జగన్ రెడ్డి ఇష్ట నగరం వైజాగ్ వెళ్లి, కోర్టులో వాగ్ములం ఇచ్చే సమయం లేదా అన్నది శ్రీను తల్లి తండ్రులే కాదు , సామాన్యులు కుదా అడుగుతున్న ప్రశ్న.

# పాడేరు ఐటీడీఏలో పసుపు స్కాం

పాడేరు ఐటిడిఎలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నట్లు తెలిసింది. నిబంధనలను గాలికొదిలేసి అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనలు బేఖాతరు చేయడం, ఇ ప్రొక్యూర్‌మెంటుకు బదులుగా సాధారణ టెండర్లు పిలవడం, సమయాన్ని భారీగా కుదించడంద్వారా అస్మదీయులకే అవకాశం ఇవ్వడం వంటి చర్యల ద్వారా కోట్లాది రూపాయల అక్రమాలు జరిగినట్లు తెలిసింది. 84.76 కోట్ల రూపాయలతో చేపట్టిన పసుపు ప్రాజెక్టులో చోటుచేసుకున్న అక్రమాలను ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ట్రైకార్) కూడా నిర్ధారించినట్లు తెలిసింది.అక్రమాలపై విచారణ నిర్వహించిన ట్రైకార్ బృందం ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి నెలలు గడుస్తున్నా నామమాత్రపు చర్యలు కూడా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

పసుపు ప్రాజెక్టులో బకాయిల కోసం ఒక కాంట్రాక్టర్ హైకోర్టును ఆశ్రయించడంతో అక్రమాల డొంక కదిలింది. హైకోర్టు ఆదేశాలతో రాష్ట్ర ఆర్థిక శాఖ ఆ కాంట్రాక్టర్‌కు 4.19 కోట్ల రూపాయలు చెల్లించింది. ఈ నేపథ్యంలో అసలు ప్రాజెక్టులో ఏం జరుగుతోందో పరిశీలించాలని ట్రైకార్‌ను ఆదేశించింది. ప్రాథమిక పరిశీలనలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు ట్రైకార్ పేర్కొంది. ఆర్థికశాఖ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయికి వెళ్లి ట్రైకార్ బృందం చేసిన పరిశీలనలో అవకతవకలు వాస్తవమ ని నిర్ధారణ అయినట్లు తెలిసింది. అక్రమాలు ఎలా జరిగియి? వాటికి బాధ్యులెవరు అన్న అంశాలను వివరిస్తూ ట్రైకార్ అధికారులు మార్చి నెలలోనే సుదీర్ఘ నివేదికను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిసింది.పసుపు ప్రాజెక్టులో భాగంగా విత్తనాల కొనుగోళ్లలో అనేక నిబంధనలను ఐటిడిఎ అధికారులు ఉల్లంఘించారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్‌నే ఏమార్చుడానికి ప్రయత్నించినట్లు తెలిసింది. ప్రభుత్వానికి ట్రైకార్ ఇచ్చిన నివేదికలో దీనిని వివరంగా ప్రస్తావించినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం జిల్లా కలెక్టర్‌కు పంపిన ఫైలులో పసుపు ప్రాజెక్టు గురించి అసలు వివరించలేదని సమాచారం. ప్రాజెక్టుకు ఎంత మొత్తం కేటాయించారు? దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎంత? అన్న ప్రస్తావనను కూడా చేయలేదని తెలిసింది. పాజెక్టులో భాగంగా అమలు చేస్తున్న స్కీమ్‌లు, అవసరమైన ముడిపదార్థాలు, వాటికోసం అవసరమైన నిధుల వివరాలను కూడా ప్రస్తావించకుండా ప్రాజెక్టు లక్ష్యాలను మాత్రమే పేర్కొని అమలుచేయడానికి అనుమతిని కోరినట్లు తెలిసింది. అయినా 'ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పథకాన్ని అమలు చేయాలి' అని ఉత్తర్వులు జారీ చేశారు. అయినా, అనేక నిబంధనలను ఐటిడిఎ అధికారులు ఉల్లంఘించినట్లు ట్రైకార్ అధికారులు నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం లక్ష రూపాయలు దాటిన ప్రతి పనిని ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారానే చేయాలి. ఐటిడిఎ అధికారులు ఈ నిబంధనను ఏమాత్రం ఖాతరు చేయలేదు. 4.19 కోట్లరూపాయల విలువైన సీడ్ కొనుగోలు ప్రక్రియను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా కాకుండా బాక్స్ టెండర్ల ద్వారా నిర్వహించినట్లు ట్రైకార్ పరిశీలనలో తేలింది. పాడేరు ఐటిడిఎలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం లేదంటూ తాము చేసిన పనిని సమర్థించుకోవడానికి అధికారులు ప్రయత్నించారని, అయితే అది సరికాదని ట్రైకార్ పేర్కొన్నట్లు సమాచారం. మరికొన్ని ఇతర అంశాల్లో ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని అమలు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించినట్లు తెలిసింది. దీనికి సంబంధించి పాడేరు, ఐటిడిఎకు సంబంధించి ఆరుగురు అధికారులను బాధ్యులుగా గుర్తించినట్లు తెలిసింది. 25 మినీ బాయిలర్లు, 25 మినీ పాలీషర్లు కొనుగోళ్లకు సంబంధించి ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో నిర్వహించిన టెండర్ల ప్రక్రియలో గడువును కుదించారు. నిబంధనల ప్రకారం కనీసం 14 రోజులు గడువు ఇవ్వాల్సి ఉండగా, కేవలం వారం రోజులు మాత్రమే ఇచ్చారు. పోటీని తగ్గించడానికే ఈ పనిచేశారని ట్రైకార్ నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. ఈ చర్య ద్వారా తమకు కావాల్సిన వారికే టెండర్ దక్కేలా చూశారన్న ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం 5శాతం ఎక్సెస్‌కే అనుమతి ఇవ్వాల్సిఉండగా, 21.3శాతం అదనపు రేటును ఖరారు చేసినట్లు తెలిసింది. దీనికి సంబంధించిన అగ్రిమెంటు బాండ్ అందుబాటులో లేదని సమాచారం. ఇ- ప్రొక్యూర్‌మెంట్‌లో ఖరారుచేసిన ధరలను ప్రామాణికంగా తీసుకుని మార్క్‌ఫెడ్ నుంచి 1705 బాయిలర్లు, 840 పాలిషర్ల కొనుగోళ్లకు సిద్ధపడ్డారు.

## రైలు ప్రమాద బాధితులకు చెక్కులు అందించిన మంత్రి బొత్స



**విజయనగరం:** కంటకాపల్లి రైలు ప్రమాద బాధితులను మంత్రి బొత్స సత్యనారాయణ పరామర్శించారు. వారికి నష్ట పరిహారం చెక్కులను మంత్రి అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుట పడే వరకు ఆసుపత్రిలోనే చికిత్స పొందాలని సూచించారు. బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రైలు ప్రమాద ఘటనలో మృతి చెందిన 13 మందికి, 30 మంది గాయపడిన వారికి కలసి మొత్తం 43 మందికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2.59 కోట్లు పరిహారంగా అందజేస్తోందని మంత్రి బొత్స తెలిపారు. మంగళవారం 8 మందికి పరిహారం అందించామని, ఈ రోజు 12 మందికి పరిహారం అందజేశామని, రేపటిలోగా అందరికీ పరిహారం అందిస్తామని మంత్రి వెల్లడించారు. గాయాలపాలైన వారు జీవితాంతం బాధపడకుండా వారికి తోడ్పాటు అందించేందుకు ముఖ్యమంత్రి.. శాశ్వత అంగవైకల్యం పాలైన వారికి రూ.10 లక్షల సహాయం ప్రకటించారు. నెల రోజులకు మించి ఆసుపత్రిలో చికిత్స అవసరమయిన వారికి రూ.5 లక్షలు, నెల రోజుల్లోపు చికిత్స పూర్తయి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన వారికి రూ.2 లక్షలు సహాయం అందిస్తున్నామని మంత్రి బొత్స తెలిపారు.

## ఇష్టానుసారం నిర్మాణాలను తొలగిస్తున్నారు

-మొదటి పేజీ తరువాయి



విమర్శించారు. ఇప్పుడు అలిపిరి మంటపాన్ని తొలగిస్తామని చెపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మంటపాలను తొలగించాలంటే కేంద్ర పురావస్తు శాఖ అనుమతి, పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. అలిపిరి మంటపాన్ని 500 సంవత్సరాల కంటే ముందే నిర్మించారని... దాన్ని ఏమి చేయాలన్నా పురావస్తుశాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. ఇష్టానుసారం వ్యవహరిస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని... ప్రతిఘటిస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఈరోజు పురందేశ్వరి అలిపిరిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.

## చిత్తూరు జిల్లాలో బోల్తాపడిన బస్సు.. 22 మందికి గాయాలు

**పుదుచ్చేరి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ప్రైవేటు బస్సు**


**ప్రమాద సమయంలో బస్సులో 33 మంది ప్రయాణికులు**

**సికింద్రాబాద్‌కు చెందిన లలిత, తమిళనాడు ప్రయాణికుడికి తీవ్ర గాయాలు**



చిత్తూరు జిల్లా గుడిపాల మండలం గొల్లమడుగు మలపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 22 మంది గాయపడ్డారు. పుదుచ్చేరి నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు చిత్తూరు-వేలూరు జాతీయ రహదారిపై గొల్లమడుగు మలుపు వద్ద అదుపు తప్పి పక్కనే ఉన్న గోడను ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ఘటనలో 22 మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సికింద్రాబాద్‌కు చెందిన లలిత (65), తమిళనాడులోని మణియంబాడికి చెందిన కుబేంద్రన్ (35) తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సుల్లో 33 మంది ప్రయాణికులు ఉన్నారు. అతివేగమే ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇష్టానుసారం మాట్లాడుతున్నావే చెల్లెమ్మా



ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మరోసారి విమర్శలు గుప్పించారు. టీడీపీకి సపోర్ట్ చేస్తున్నారంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. 'సంస్థాగతంగా బీజేపీని (అంటే తమరున్న పార్టీని) ఫణంగా పెట్టి మీ సామాజికవర్గ కుటుంబ పార్టీ అయిన టీడీపీ బలోపేతం కోసం తపిస్తున్నావని ఢిల్లీ పెద్దలకూ తెలుసులేమ్మా పురందేశ్వరి. ఇసుకను గతంలో దోచుకునేవారు. ఇప్పుడు సహజవనరుల దోపిడీ తగ్గి ప్రభుత్వానికి కొంత ఆదాయం వస్తోందని తెలుసుకోమ్మా. గాలి బుడగలా ఎగురుతూ, ఇష్టానుసారం మాట్లాడుతున్నావే చెల్లెమ్మా!' అని ట్వీట్ చేశారు.

## 'సుప్రీం'ను ఆశ్రయించిన ఎంపీ రఘురామ! జగన్ కేసుల్లో జాప్యం జరుగుతోందని పిటిషన్

**తెలంగాణ సీబీఐ కోర్టు జగన్‌పై కేసులను 3,071 సార్లు వాయిదా వేసిందన్న రఘురామ**

**జగన్ కేసుల విచారణలో జాప్యం జరుగుతోందని ఫిర్యాదు**

**కేసులను మరో రాష్ట్రానికి బదిలీచేయాలని విజ్ఞప్తి**

**రఘురామ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరపనున్న సర్వోన్నత న్యాయస్థానం**



ఏపీ ముఖ్యమంత్రి జగన్‌పై కేసులకు సంబంధించి నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజు తాజాగా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసుల్లో విచారణను తెలంగాణ నుంచి మరో రాష్ట్రానికి బదిలీచేయాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. "జగన్ కేసులపై తెలంగాణ సీబీఐ కోర్టులో జాప్యం జరుగుతోంది. ఈ కేసులను సీబీఐ కోర్టు 3,071 సార్లు వాయిదావేసింది. జగన్ ప్రత్యక్షంగా హాజరుకాకుండా సీబీఐ కోర్టు మినహాయింపు ఇచ్చింది. వందల కొద్దీ డిశ్చార్జి పిటిషన్లు వేశారు. డిశ్చార్జ్ పిటిషన్లతో కేసు విచారణ జాప్యం జరిగే అవకాశం ఉంది" అని రఘురామ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ భట్టి ధర్మాసనం శుక్రవారం విచారణ జరపనుంది.

# కానరాని మీడియా స్వేచ్ఛ

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలం దాపురించింది. మీడియా కు స్వేచ్ఛ, జర్నలిస్టులకు రక్షణ ఎండ మావులే అవుతు న్నాయి. గత కొన్నేళ్లలో ప్రపంచం లోని పలు దేశాలలో దాదాపు వెయ్యి మంది జర్నలిస్టులు విధి నిర్వహణలో హత్యకు గురయ్యారు. మన దేశం లోనూ హత్యలకు, చిత్ర హింసలకు, దాడులకు గుర వుతున్న సంఘటనలు లేక పోలేదు. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 2న "జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. జర్నలిస్టులకు రక్షణ చర్యలు తీసుకోక పోవడం బాధాకరం. నవంబరు 2వ తేదీ దినం విషయానికి వస్తే అంతర్జాతీయ భావ ప్రకటనా స్వేచ్ఛ పరస్పర మార్పిడి ' (ఇంటర్నేషనల్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ ఎక్స్ఛేంజ్ – ఐఎఫ్ఇఎక్స్) అనే ఒక ప్రపంచ పౌర సంస్థల యంత్రాంగం ప్రతి ఏడాది నవంబరు 2న 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' 2011లో నిర్ణయించింది. ఆ తేదీని ఎందుకు ఎంచుకున్నారంటే 2009 నవంబరు 23న ఫిలిప్ప యిన్స్ లోని మాగుయిండానా ప్రాంత గవర్నర్ ఎన్నికలో ఒక అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసే కార్యక్రమంలో పాల్గొనేందుకు కొందరితో పాటు, వార్తా సేకరణకై పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కూడా వెళ్లారు. వారి వాహన శ్రేణిపై విరుచుకు పడిన సాయుధ ముఠా, వారందరినీ అభ్యర్థి మద్దతు దారులుగా భావించి కిడ్నాప్ చేసి కాల్చి చంపింది. ఈ దారుణ కాండలో 58 మంది మరణించగా వారిలో 34 మంది జర్నలిస్టులే వున్నారు. 2013లో ఐఎఫ్ఇఎక్స్ సభ్యులు, భావ ప్రకటనా స్వేచ్ఛను కోరుకొనే పౌరసమాజ కార్యకర్తల వినతి, పరిస్థితి తీవ్రత మేరకు 2013 డిసెంబరులో ఐక్యరాజ్య సమితి 70వ వార్షికోత్సవం సందర్భంగా జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని ఆమోదించి నవంబరు రెండవ తేదీని 'జర్నలిస్టులపై నేరాలు చేసిన వారిని శిక్షించకుండా వదల వద్దని కోరే అంతర్జాతీయ దినం' పాటించాలని నిర్ణయించింది. అదే సంవత్సరం నవంబరు రెండున మాలీ దేశంలో వార్తల సేకరణకు వెళ్లిన ఇద్దరు ఫ్రెంచి జర్నలిస్టులు ఘిష్‌లైన్ డ్యూపాంట్, క్లాడె వెర్లోన్‌లను హత్య చేశారు. అప్పటి నుంచి జర్నలిస్టుల మీద నేరాలు చేసిన వారెవరినీ వదలవద్దంటూ ఐఎఫ్ఇఎక్స్ సంస్థ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. ఏటా ఆ రోజు ఐరాస సభ్య దేశాలు తమ దేశాలలోని జర్నలిస్టుల కేసులను సమీక్షించాలని, దోషులకు శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకో వాలని నివేదికలు ప్రకటించాలని యునెస్కో సభ్యదేశాలకు లేఖలు రాయటమే గాకుండా ప్రతి సంవత్సరం ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారి భజనచేస్తూ లాభార్జనే ప్రధాన వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు,చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్ధం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేత ల్లోకి తీసుకొనేందుకు ప్ర యత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్ధిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్ధమే పరమార్ధంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించ కుండా ఒక మూలన పడ వేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్దం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకో లేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తి పోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటంలో ప్రెస్ కౌన్సిల్ చేష్టలు ఉడిగి ఉంది. ఘటనలపై విచారణలు జరపటం, సిఫార్సులు చేయటం, సుభాషితాలు చెప్పటం తప్ప దానికి ఎలాంటి అధికారాలు లేవు. దేశంలో ప్రెస్ కౌన్సిల్ నేడు ఏమీ చేయలేని స్థితిలో ఉంది. అటు తప్పు చేసిన యాజ మాన్యాలను, ఇటు మీడియా స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వాలను నిలదీయలేని సంకట స్థితిలో వుంది. ప్రెస్ కౌన్సిల్‌కు, ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రతినిధుల ఎంపిక జరగాలని, తగిన అధికారాలు ఇవ్వాలన్న న్యాయమైన డిమాండ్లను ఎవరూ పట్టించు కోవటం లేదు.

# పుట్టపర్తి లో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం





**సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే తిప్పేస్వామి**

**భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆద్యులు అమర జీవి జిల్లా కలెక్టర్**

**పుట్టపర్తి, నవంబర్ 01: జన సూర్య శ్రీ :** తెలుగు భాష మన మాతృభాష అని, తెలుగువారికోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు అన్నది అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే అని మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు మరియు మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి కలెక్టరేట్ ఆవరణలో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేసి పోలీస్ గౌరవ వందనన్ని స్వీకరించారు.పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సాయి ఆరామం నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు,పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ టివిస్ చేతన్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ముఖ్య అతిథులు మొదట ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులు మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయం పై నృత్య ప్రదర్శన చేశారు. .అలాగే పుట్టపర్తి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్,ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు వేరువేరుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ నేపథ్యాన్ని సభలో వివరించారు. అనంతరం గౌరవ అతిథి మడకశిర ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగుజాతి గౌరవాన్ని కాపాడుకొనే దిశగా తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ఆనాడు అమరజీవి చేసిన త్యాగఫలమే నేడు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. . తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరంతరం పోరాటం చేసిన ఫలితంగా ఈరోజు నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ప్రభుత్వం ఖరారు చేసినట్లు తెలిపారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్త ఆంధ్రప్రదేశ్ గా మారిందని ఎమ్మెల్యే తెలిపారు.

జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు జాతికి చేసిన సేవలు ఎనలేవని పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలం ఎంతో మంది పోరాట ఫలితంగా తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. నేడు వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంక్షేమం ,అభివృద్ధి అందించాలన్న మహోన్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ ఫలాలను ప్రభుత్వం ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. మన రాష్ట్రంలో అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి జరుగుతోందని అన్నారు. ప్రజలు భాష ప్రాతిపదికన ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక ఉద్యమాలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాధనకై అమరజీవి పొట్టి శ్రీరాములు ఇచ్చిన స్ఫూర్తితో ప్రజలు చైతన్య వంతులై పోరాట పటిమతో ఉద్యమించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు ఆయా శాఖల ద్వారా లక్ష్య సాధనకు కృషి చేస్తున్నందునకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే ఈ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.

జిల్లా ఎస్పీ మాధవరెడ్డి తన ఉపన్యాసంలో తెలుగు భాష మాధుర్యాన్ని తెలుగుజాతి ఔన్నత్యాన్ని తెలుగు పదాలను వివరిస్తూ ఎందరో త్యాగధనుల సేవల ఫలితంగానే నేడు మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన త్యాగం కృషి వెలకట్టలేమని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణను అలవర్చుకోవాలని చరిత్రలో జరిగిన ఘట్టాలు మహనీయుల జీవిత విశేషాలను తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వాటన్నింటిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర విభజన అనంతరం వ్యవసాయం ,పరిశ్రమలు సాంకేతిక తదితర రంగాల్లో కూడా మన రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతున్నదని తెలిపారు.

జిల్లా సంయుక్త కలెక్టర్ టివిస్ చేతన్ మాట్లాడుతూ ఆనాడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఉన్నత ఆశయంతో చేసిన త్యాగాల ఫలితంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. డిఆర్ఓ కొండయ్య తెలుగు భాష ప్రాధాన్యత తెలుగు తల్లికి వందనం పై ఆలపించిన గేయాలు , విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా సాంస్కృతిక బృందానికి తదితరులకు బహుమతి ప్రధానం చేసి ప్రోత్సహించారు.విష్ణు,జిల్లా అగ్రి బోర్డు చైర్మన్, ఆవుటాల రమణారెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ ఏవి రమణారెడ్డి, పుడా చైర్మన్ లక్ష్మీనరసమ్మ మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, డిఆర్ఓ కొండయ్య ఆర్డీవో భాగ్యరేఖ. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి మాధవ రెడ్డి,డి ఆర్ డి ఎ పి డి నరసయ్య,పీఆర్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, డిసిఓ కృష్ణ నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్ భాష, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రషీద్ ఖాన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామకృష్ణ, ఏపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఐసిడిఎస్ పిడి లక్ష్మి కుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ , డిపిఓ విజయ్ కుమార్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, ఎల్ డి ఎం, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, సిపిఓ విజయ్ కుమార్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ఖయ్యం, చేనేత జోళ్ శాఖ అధికారి రమేష్ బాబు, ఇతర శాఖల అధికారులు , పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సంస్థాపన సారథి



నవీన భారతదేశ సంస్కర్తలలో అగ్రగణ్యుడు దయానంద స్వరాజ్ నినాదాన్ని తొలిసారి నినదించి భారతీయుల మనసులలో చొప్పించిన దేశభక్తులు దయానంద సరస్వతి జయంతి.స్వామి దయానంద సరస్వతి (ఫిబ్రవరి 12, 1824 – అక్టోబర్ 30, 1883) ఆర్య సమాజ్ స్థాపకుడు, అజానాంధకారం, దారిద్ర్యం, అన్యాయన్ని ఎదురించి పోరాడిన ముని. హిందు ధర్మ సంస్థాపనకు నడుం బిగించిన ఋషి. 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి, ఎందరో స్వాతంత్ర్య సమర యోధులకు ప్రేరణ అయిన దేశ భక్తులు. భారతదేశం భారతీయులకే అనే "స్వరాజ్" నినాదాన్ని మొదటి సారిగా ప్రవచించినది ఆయనే. వేదాలను అంత చక్కగా అధ్యయనం చేసిన వారు భారత దేశంలో మరొకరు లేరు అని ఈయన గురించి స్వయంగా అరవిందుల వారే అన్నారు. దయానంద సరస్వతి ఫిబ్రవరి 12, 1824లో గుజరాత్ లోని తంకార అనే గ్రామంలో ఒక వర్తక కుటుంబంలో జన్మించారు. ఆయన అసలు పేరు మూలశంకర్. ఆయన తండ్రి ఒక మహా శివ భక్తుడు. పద్నాలుగేళ్ల ప్రాయంలో ఒక శివరాత్రి నాడు శివలింగంపై విసర్జిస్తున్న మూషికాలను చూసి, ధర్మం పేరిట జరిగే మోసాలు మూఢనమ్మకాలు గ్రహించి 1846లో భగవంతుడిని వెతకడానికి ఇల్లు వదిలి వెళ్లారు. ఆ ప్రయాణంలో ఎందరో యోగులు మునుల సాంగత్యంలో గడిపి దయానంద అన్న నామం పొందారు. భగవంతుని తపనలో భ్రమిస్తూ మథురలోని స్వామి విరజానంద సరస్వతి వద్దకు చేరుకున్నారు. అక్కడే వేదోపనిషత్తులను ఔపోసనం పట్టి గురువు ఆజ్ఞ మేరకు దేశమంతట ప్రబోధించుటకు బయలు దేరారు. ఆయన తన వాదనలను, ఉద్యమాన్ని సమర్థిస్తూ అథర్వణ, యజుర్వేదం వంటివి భాష్యం చేసిన వేద భాష్యకారుడైనారు. ప్రయాణ మార్గమున దేశ స్థితిగతులు, దీనమైన శోచనీయమైన హిందు సమాజమును అవగాహన చేసుకున్నారు. భారతావని బ్రిటిష్ పాలనలో ఉంది. ఒకప్పుడు విశ్వమానవ సామ్రాజ్యానికి, ధర్మ సంస్కృతులకు కేంద్రమైన భారతదేశం ఆ సమయంలో అపారమైన దరిద్రంలో స్వయం వినాశనానికి పరుగులి డుతుండడం చూసి శోకించారు. హిందు సమాజం ఎటువైపు నుండి చూసినా కుల, మత వర్గ విభేదాలతో ఖండములగు చుండడాన్ని చూసి చలించి పోయారు.

అంధ విశ్వాసం, అంటరానితనం, సతి, బాల్య వివాహాలు ధర్మం పేరుతో జరుగుతున్న అవాంఛనీయమైన ఆచారాలు చూసి ఆవేదనకు గురై, వాటిని ఛేదించడానికి 'పాఖండ ఖండిని ' అన్న పతాకాన్ని ఆవిష్కరించారు. భారత దేశాన్ని, హిందు సమాజాన్ని జాగృత పరచాలని సంకల్పించి ఎన్నో పురోగామి సంస్కరణలు చేపట్టారు. అందులో భాగంగా సతి, బాల్య వివాహాలు, అంటరానితనం, వరకట్న దురాచారాన్ని బహిష్కరించారు. స్త్రీ విద్య పరిచయం చేసారు. ధర్మ సంస్థాపనకు శాశ్వత సంస్థగా, దేశ సంఘ సంస్కరణకు పునాదిగా, 10 ఏప్రిల్ 1875 న ముంబాయి నగరంలో మొదటి ఆర్యసమాజము స్థాపించారు. మేడంకామా, గురుదత్ విద్యార్థి, వినాయక్ దామోదర్ సావర్కార్, లాలా హర్‌దయాళ్, మదన్‌లాల్ ధింగ్రా, రాంప్రసాద్ బిస్మల్, మాహాదేవ గోవిందరనడే, స్వామి శ్రద్ధానంద, మహాత్మా హంసరాజ్, లాలా లజపతిరాయ్ తదితరులు ఆయనచే ప్రభావితు లైనారు. ఆయన రచించిన సత్యార్థ ప్రకాష్ గ్రంథం సుప్రసిద్ధమైనది. మత మార్పిడిలు చేసిన వారిని తిరిగి హిందూ మతంలోకి రప్పించడానికి శుద్ధి ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో దయానంద సరస్వతి పెక్కుమందికి కంట్లో నలుసు అయినారు. ఏడు సార్లు విష ప్రయోగాలు జరిగిననూ బస్తి, న్యోళి అనే యోగ ప్రక్రియ ద్వారా ప్రేగులను ప్రక్షాళనము చేసుకుని వాటిని విఫలము చేసినను, చివరి సారిగా అక్టోబర్ 30, 1883 దీపావళి సాయంత్రము జరిగిన విష ప్రయోగంతో క్షీణిస్తూ ఓంకార నాదంతో సమాధి అవస్థలో మోక్షాన్ని పొందారు. 30 అక్టోబరు, 1883న దయానంద సరస్వతి మరణించారు.

# కళా తపస్వి శాంతారామ్

శాంతారాం రాజారాం వణకుద్రే (నవంబరు 18, 1901 – అక్టోబరు 30, 1990) భారత దేశపు చలన చిత్ర రంగంలో చరిత్ర సృష్టించిన అద్భుత చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు వి. శాంతారామ్. ఆయన ఒక కళా తపస్వి. శాంతారామ్ దాదాపు ఏడు దశాబ్దాలుగా చిత్ర నిర్మాతగా వృత్తిని కలిగి చలనచిత్ర మాధ్య మాన్ని సాంఘిక మార్పుకు సాధనంగా వినియోగించు కోవడానికి ప్రయత్నం చేశారు. ప్రారంభ చిత్రనిర్మాతలలో ఆయన ఒక వైపు మానవతా వాదాన్ని సమర్థించడానికి, మరోవైపు మూర?త్వం మరియు అన్యాయాన్ని బహిర్గతం చేయడానికి చిత్రాలను విజయ వంతంగా ఉపయోగించారు. ఆయన "డా.కోట్నిస్ కీ అమర్ కహానీ" (1946), "అమర్ భూపాలి" (1951), "దో ఆంఖె బారహ్ హాథ్" (1957), "నవ రంగ్" (1959), "దునియా నా మానే" (1937),"పింజ్రా" (1972) వంటి చిత్రాల తో అందరికి పరిచితుడు.

ఆయన తీసిన చిత్రాలన్నీ ఆణి ముత్యాలే. ప్రతీ చిత్రంలో ఎదో ఒక కళకు ప్రాముఖ్యత ఇచ్చి నిర్మించారు' ఝనక్ ఝనక్ పాయల్ బాజేలో' నృత్యానికి, 'నవరంగ్' లో కవిత్వానికి, 'గీత్ గాయా పత్తరోన్' చిత్రంలో (తెలుగులో 'అమరశిల్పి జక్కన' చిత్రానికి ఆధారం. సాంఘిక చిత్రంగా మలిచారు) శిల్పానికి, ఇలా ఎన్నో కళలని దృశ్య కావ్యాలుగా మనకి అందించారు. వారి చిత్రాలలో పాటలు అమృత గుళికలు. 'జల్ బిన్ మచిలీ' చిత్రంలో ఒక పాము డాన్స్ చాలా అద్భుతం గా ఉంటుంది. అది మన తెలుగుచిత్రం 'అగ్నిపూలు' లో జయప్రద చేశారు. అంతే కాదు వారి చిత్రాలు సందేశాత్మకంగా ఉండి ప్రజలని ఆలోచింప జేసేలా ఉంటాయి. ఉదాహర ణకి 'తూఫాన్ అవుర్ దియా' చిత్రంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని నిలబడాలని, 'దో ఆంఖేన్ బారా హాత్' చిత్రంలో మంచితనంతో ఎంత దుర్మార్గులనైనా మార్చ వచ్చనీ, 'సుభా క తారా' చిత్రంలో వితంతు వివాహ సంస్కరణ గురించి చెప్పారు.. ఇలా ఎన్నో అద్భుత చిత్రాలు ఆయన దర్శకత్వంలో వెలువడ్డాయి. డా వి.శాంతారామ్ మహా రాష్ట్ర లోని కొల్హాపూర్‌కు సమీప గ్రామంలో తేదీ–18–11–1901వ సంవ త్సరంలో జన్మించారు. 1921లో నటుడిగా చిత్ర రంగ ప్రవేశం చేసిన ఆయన మూకీ, టాకీలు అన్నీ కలిపి 25 చిత్రాల్లో నటించారు. సుమారు 90 సినిమాలు నిర్మించారు. వీటిలో 55 సినిమాలకు స్వయంగా ఆయనే దర్శకత్వం కూడా వహించారు. కళాత్మక, వ్యాపార దృక్పథాలను మేళ వించిన విలక్షణ దర్శకునిగా పేరుగాంచారు. అమరజ్యోతి, ఆద్మీ, దునియా న మానే, పడోసీ, స్త్రీ, అమర్ భూపాలీ, డా కోట్నిస్ కీ అమర్ కహానీ మొదలగు సినిమాలు శాంతా రామ్ దర్శ కత్వంలో వచ్చిన కొన్ని ఆణి ముత్యాలు. నవరంగ్, గీత్ గాయా పత్థరోంనే, ఝనక్ ఝనక్ పాయల్ బాజే మొ చిత్రాల్లో కళాకారుడి అంతరంగాన్ని, ఆవేదనను ఆవిష్కరించారు. 'శాంతారామ' అనే పేరుతో తన ఆత్మకథను రాసుకున్నారు. చిత్రపరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ... 1985లో కేంద్ర ప్రభుత్వం 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డును బహూక రించింది. ఉత్తమ దర్శకుడికి ఫిల్మ్‌ఫేర్ అవార్డు (1957)బీ దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుబీ పద్మ విభూషణ్‌బీ నాగపూర్ విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందిన ఆయన అక్టోబరు 30, 1990 వ సంవత్సరంలో మరణించాడు.

# చంద్రబాబుకు వచ్చింది మధ్యంతర బెయిలే..!

- నిజం గెలిచిందని చెప్పుకోవడం హాస్యాస్పదం
- నాలుగు వారాల తర్వాత మళ్లీ జైలు తప్పదు
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

**అనంతపురం, నవంబర్ 1 : (జన సూర్య శ్రీ) :** ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మాత్రమే ఇచ్చిందని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కానీ టీడీపీ నేతలు మాత్రం 'నిజం గెలిచింది' అంటూ చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుధవారం జిల్లా వైసీపీ కార్యాలయం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఏ ఖైదీకయినా అనారోగ్య కారణాలు ఉంటే న్యాయస్థానాలు బెయిల్ ఇస్తాయని.. చంద్రబాబు విషయంలో కూడా అదే జరిగిందని చెప్పారు. కంటి ఆపరేషన్ కోసం హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ నాలుగు వారాల పాటు మంజూరు చేసిందని గుర్తు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు పాత్ర ఉందని, ఆయనకు బెయిల్ ఇవ్వాలని దాఖలు చేసిన పిటీషన్ వాదనల సమయంలో చంద్రబాబు తరపు న్యాయవాదులు కంటి చికిత్సను ప్రస్తావించడం వల్లే బెయిల్ వచ్చిందని తెలిపారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు పీఏ శ్రీనివాస్ కీలకంగా ఉన్నారని, అయితే ఆయన్ను విదేశాలకు పంపించి విచారణకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. మధ్యంతర బెయిల్ విషయంలోనూ రాజకీయం చేయడం సిగ్గుచేటని అన్నారు. నాలుగు వారాల మధ్యతర బెయిల్ గడువు ముగిశాక మళ్లీ చంద్రబాబు జైలుకు వెళ్తారని స్పష్టం చేశారు.



## పెద్దపప్పూరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

రికార్డుల నిర్వహణ ,గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసుల సమీక్ష.
సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా వేయాలని ఆదేశాలు
చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు కృషి చేయాలని సూచనలు

**అనంతపురం బ్యూరో నవంబర్ 1 (జనసూర్యశ్రీ) :** జిల్లాలోని పెద్దపప్పూరు పోలీసు స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ మరియు రికార్డుల నిర్వహణ, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులను లోతుగా పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్, లాకప్ గదులను పరిశీలించారు. పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రజలు, పోలీసు



సిబ్బంది కోసం నూతనంగా జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నుండీ పంపిన వాటర్ డిస్పెన్సర్ నుండీ ఎలాంటి శుద్ధ జలం వస్తుందో స్వయానా ఎస్పీ నీరు తాగి పరీక్షించారు . పోలీసు స్టేషన్లకు వచ్చే పిటీషనర్ల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, అనవసరంగా ఎవర్నీ పోలీసు స్టేషన్లకు పిలిపించడం చేయరాదని సూచించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. అనంతరం పోలీసు స్టేషన్ ల పరిధిలో ఉన్న గ్రామాల్లోని పరిస్థితులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇసుక అక్రమ రవాణా,మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, గంజాయి, నాటు సారా తయారీ, అమ్మకాలు తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు.

## మున్సిపల్ కార్మికులకు జీతాలు చెల్లించాలని కమిషనర్ కు వినతి - ఏఐటీయూసీ

**గుంతకల్ టౌన్ నవంబర్ 1 ( జన సూర్య శ్రీ):**ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం క్లాప్ ఆటో డ్రైవర్లకు దాదాపు 5నెలల జీతాలు వేయలేదని వెంటనే కార్మికులకు వేతనాలు ఇవ్వాలని కోరుతూ గుంతకల్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే వేతనాలు ఇచ్చేంత వరకు ఆటో డ్రైవర్లు విధులకు హాజరు కాకుండా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలియచేయడం జరిగింది. అలాగే కనీస వేతనం 18500 ఇవ్వాలని, అప్కాస్ ద్వారా వేతనాలు ఇవ్వాలని, పీ ఎఫ్, ఈ యాస్ ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పండుగ వారాంతపు సెలువలు ఇవ్వాలి,నెల నెల జీతాలు వేయలేని రెడ్డి ఏజెన్సి ని రద్దు చేయాలని కమిషనర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు తలారి సురేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసయ్య ప్రజా నాట్యమండలి నాయకులు పుల్లయ్య, క్లాప్ ఆటో డ్రైవర్లు చిన్నా, సాయి, జిలాన్ నూర్ బాషా, ప్రసాద్ సీనా, పవన్,సూరజ్, కృష్ణ, సురేష్ తదతరులు పాల్గొన్నారు.



## ఎన్నికలకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్



**మడకశిర నవంబర్ 1( జన సూర్య శ్రీ ) :**గుడిబండ మండలం చెంచార గ్ కెరకెర గ్రామలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ముందడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సత్య సాయి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ కే సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆంజనేయస్వామి,గౌడ చంద్రమ్మ దేవికి పూజా గాంధీ కార్యక్రమాలు జరిపించారు. అనంతరం రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు చేసినటువంటి అభివృద్ధి పనులను వివరిస్తూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని బలపరచాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దాసోహం పడుతుందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నందువలన రైతులకు పేద ప్రజలకు నరకాలు తప్పవని తద్వారా వచ్చే ఎన్నికల్లో కేంద్రం లో బీజేపీ ప్రభుత్వానికి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి ఓట్లతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నాగరాజు, నాయకులు మంజునాథ తదితరులు పాల్గొన్నారు

## అమర జీవి త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్రం .

సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి.



**పుట్టపర్తి రూరల్, నవంబర్ 1 (జన సూర్య శ్రీ) :** అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రంగా అవతరించిందని, తెలుగు తల్లి కీర్తిని దశదిశలుగా చాటిన మహనీయుని త్యాగాలను అందరూ స్మరించుకోవాలని, ఎస్పీ మాధవ్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఎస్వీ .మాధవ్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవిగా పేరొంది మహాపురుషుడుగా నిలిచారన్నారు. నేడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ప్రపంచంలో అంది వచ్చిన అవకాశాలను, చదువులతో పాటు అన్ని అంశాలలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నారు అన్నారు.ప్రభుత్వం,రాష్ట్ర పురోగతి చెందాలని కొత్త జిల్లాలు ఏర్పడినప్పుడు పోలీస్ యంత్రాంగం విభజన జరిగితే సత్యసాయి జిల్లా పోలీస్ యంత్రాంగం ఛాలెంజ్ గా తీసుకొని, ముందుకెళుతోందని, అదే స్ఫూర్తితో సత్యసాయి జిల్లాను అన్ని అంశాలలో రాష్ట్రంలో ఒక అగ్రగామిగా నిలిపే విధంగా పోలీసులు, సిబ్బంది బాగా పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని, తెలుగు జాతికి చెందిన మనమందరం అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ నిరతిని గుర్తుపెట్టుకోవాలని ఎస్పీ కోరారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ,విష్ణు , ఏ అర్ డీఎస్పీ%ఓ% విజయ్ కుమార్, ఏవో సుజాత , ఆర్ ఎస్ ఐ లు టైటాస్, నారాయణ, రాజశేఖర్ రెడ్డి , ఆర్ ఎస్ ఐ లు వెంకటేశ్వరరావు, రాజు, ప్రదీప్, డిపిఓ కార్యాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చేయాలి
## సిపిఐ, న్యూ డెమోక్రసీ డిమాండ్



**గుంతకల్ టౌన్ నవంబర్ 1 ( జనసూర్య శ్రీ):**రైతులు సాగు చేసిన పంటలు పూర్తిగా దెబ్బతిని రైతన్నలు అప్పుల ఊబిలో కూలిపోయారు. రైతు రుణమాఫీ ప్రభుత్వం ప్రకటించాలని సిపిఐ, న్యూ డెమోక్రసీ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని అమీన్ పల్లి , నరసాపురం, నక్కల దొడ్డి తండాలో వేరుశనగ, కంది పంట, ఆముదం పంట పొలాలను సందర్శించడం జరిగింది. మా పరిశీలనలో వేరుశెనగ పంట , కంది పంట వర్షం లేక పూర్తిగా ఎండి పోవడం జరిగినది. ఆముదం పంటకు నామల పురుగు ఆశించి పూత, ఆకులను తినేయడముతో కాండములు మాత్రమే కనపస్తున్నాయి. అనేక పురుగుమందులను పిచికారి చేసిన పురుగు మాత్రం చనిపోవడం లేదని రైతులు తెలుపుతున్నారు. జిల్లాలో ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో రైతులు వేసిన వేరుశనగ, పత్తి, కంది పంటలు ఆగస్టు నుండి ఇప్పుడు వరకు వర్షాలు రాకపోవడంతో పూర్తిగా పంటలు ఎండిపోయినాయి దీనివలన రైతులు పెట్టిన పెట్టుబడి రాక పూర్తిగా నష్టపోవడం జరిగింది. రబీ సీజన్లో లో వేసే పప్పు శనిగ పంట పెట్టడానికి రైతులు వేలాది రూపాయలు పెట్టి సేద్యం చేసుకుని ఉన్న, వర్షాలు రాకపోవడంతో పంట పెట్టలేక బీడు భూములుగా ఉంచుకున్నారు. దీనివలన చిన్న సన్న కారు, మధ్యతరగతి రైతులు, కౌలు రైతులు పంటలు పెట్టలేక తీవ్రంగా నష్టపోవడం జరుగుతున్నది.జిల్లాలో కరువు పరిస్థితులు ఏర్పడడంతో వ్యవసాయ కూలీలకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో తెలంగాణ, కర్ణాటక, విజయవాడ ఇతర దూర ప్రాంతాలకు ఉపాధి కోసం వలస పోవడం జరుగుతున్నది. ఉమ్మడి అనంతపురం జిల్లా , గోరంట్ల మండలానికి చెందిన వ్యవసాయ కూలీలు కర్ణాటక రాష్ట్రానికి వలస పోతూ యాక్సిడెంట్ అయి 13 మంది కూలీలు మరణించడం జరిగినది .ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లా అంతటినీ కరువు మండలాలుగా ప్రకటిస్తూ రైతులందరినీ ఆదుకోవాలన్నారు. రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలు అన్నిటిని మాఫీ చేయాలన్నారు. కౌలు రైతులను ఆదుకోవాలి. వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కనిపిస్తూ రోజుకు 500 రూపాయలు కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి, వలసలను నివారించాలి, రైతులు పంటలు పెట్టడానికి ప్రైవేట్ ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల దగ్గర తీసుకున్న అప్పులు చెల్లించమని వేధింపులకు గురి చేసే వారి మీద క్రిమినల్ కేసులను నమోదు చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ , కమిటీ సభ్యులు చిన్నా, రామాంజనేయులు, శ్రీరాములు, నారాయణ షేక్షావలి రామకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వరుణ యాగం తలపెట్టిన విప్ కాపు.

ప్రజల బాగోగుల కోసం పరితపించే నేతలు అరదు
వర్షాలు కురవాలిబిరైతులు బాగుండాలీ
రామచంద్రుని తపన



**రాయదుర్గం నవంబర్ 1 (జనసూర్యశ్రీ):**రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గురువారం రాయదుర్గం పట్టణం కోటప్రాంతం శ్రీ స్వయంభు జంబుకేశ్వర స్వామి దేవాలయం లో వరుణ యాగం రైతుల కోసం చేపడుతున్నారు. రైతు పండిస్తే ఎవ్వరికైనా ఐదు వేళ్ళు నోట్లోకెళ్ళేంది దేశానికే అన్నం పెట్టే రైతన్న ఈ యేడాది తీవ్ర వర్షా భావంంతో కష్టాల్లో ఉన్నాడు.అలాంటి రైతన్నలు,వారి కుంటుంబాలకు మంచి జరగాలని యాగం చేపడుతున్నారు. ప్రజా సమస్యలు గాలికోదిలే నాయకులన్న సమాజంలో కాపు రామచంద్రారెడ్డి లాంటి నాయకులు ప్రస్తుత తరుణంలో అరుదుగా అగుపిస్తారు. గత 4 ఏళ్ళు వరుణుడి కరుణ వలన వర్షాలు సంవృద్దిగా కురిశాయి.ఈయేడాది వర్షాలు లేక పంటలు ఎండి కరువు ఛాయలు అగుపిస్తూన్నాయి. ఈనేపథ్యంలో రైతన్న తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సత్సంకల్పం తో ఆ దేవాది దేవుడు పరమేశ్వరుడు సాక్ష్యాత్తు జంబుకేశ్వరాలయంలో రైతుల శ్రేయస్సు ఆకాంక్షించిన విప్ కాపు రామచంద్రారెడ్డి వరుణయిగం తలపెట్టారు.ఏది ఏమైనా రామచంద్రారెడ్డి కి పూజలన్న,ప్రజా శ్రేయస్సన్నా మక్కువ ఎక్కువే.

## పరిపూర్ణానంద స్వామి జన్మదినానికి అన్న దాన కార్యక్రమం



**హిందూపురం టౌన్ నవంబర్ 1. (జన సూర్య శ్రీ):** నిరంతరం ధర్మ కోసం, ఈ దేశం కోసం పోరాడుతూ తన జీవితాన్ని సైతం ఈ ధర్మం కోసం త్యాగం చేసిన మహనీయుడు పూజ్య శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానంద స్వామి జన్మదిన సందర్భంగా హిందూ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో చిన్న మార్కెట్ సర్కిల్ నందు గురువారం అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకుడు కే.వీ చలపతి ఓబీసీ మోర్చా కర్నూలు ఇంచార్జ్ , రమేష్ రెడ్డి మినిస్ట్రీస్ అఫ్ అగ్రికల్చర్ సీడ్స్ బోర్డ్ డైరెక్టర్, మేడికుర్తి హరి బిజెపిరాష్ట్రనాయకుడుజగదీష్ రామాంజనేయులు ,జనార్ధన్ , టీ. స్టూడియో బాబు , నాగరాజు ,మాధవ ,మనోజ్ ,బంగారుచంద్ర ,లక్ష్మీనారాయణ , అఖిల్ , ఆదిత్య శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## అట్టహాసంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**హిందూపురం టౌన్ నవంబర్ 1. (జన సూర్య శ్రీ) :** హిందూపురం పట్టణంలో బుధవారం స్థానిక వైసీపీ సమన్వయకర్త దీపికా వేణు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా స్థానిక వైసీపీ సమన్వయకర్త దీపికా వేణు, మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, బి బ్లాక్ కన్వీనర్ నరేష్ లతో కలిసి జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వాల్మీకి సుభాష్ గాంధీ తదితరులు చిన్న మార్కెట్ సర్కిల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు , పొట్టి శ్రీరాములు అమర్ రహే, ఆంధ్ర రాష్ట్ర ఆరాధ్యుడు పొట్టి శ్రీరాములు అనే నినాదాలు చేశారు,, ఈ సందర్భంగా సుభాష్ గాంధీ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని ఎంతోమంది పోరాటాలు చేశారని ఆ పోరాటంలో అలుపెరిగిన వీరుడు గా ఉంటూ ఆఖరికి పొట్టి శ్రీరాములు తన ప్రాణాలు అర్పించారన్నారు, పొట్టి శ్రీరాములు ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని ఆయన స్ఫూర్తితోనే ఆంధ్ర రాష్ట్రం నేడు అంచలంచెలుగా అభివృద్ధి చెందుతుందన్నారు, అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయానికి అనుగుణంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని సుభాష్ గాంధీ తెలిపారు

## ఎన్నికల మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్ళండి



**తనకల్లు ,నవంబర్ 1 జనసూర్య శ్రీ :** బాబు సూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం తనకల్లు మండలంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కందికుంట వెంకట ప్రసాద్ సూచనల మేరకు బాలసముద్రం పంచాయతీలో చంద్రబాబు నాయుడు కాలనీలో తెదేపా,జనసేన పార్టీ నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ 2024 లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ఉమ్మడి మేనిఫెస్టో లో ఉన్నటువంటి అంశాలు మూడు సిలిండర్లు ఉచితం ,రైతు భరోసా 20వేల రూపాయలు ,నిరుద్యోగులకు మూడు వేల రూపాయలు, మహిళలకు బస్సు చార్జీలు ఉచితం, యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు, 18 నుండి 59 సంవత్సరం లోపల మహిళలకు 1500 వందల రూపాయలు, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున ఇస్తామని హామీ ఇస్తున్న పత్రాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ,జనసేన కన్వీనర్ కె.వి రమణ ,మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, జిల్లా టిడిపి బీసీ సెల్ సోంపాలెం నాగభూషణం, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర , మాజీ ఎంపీటీసీలు రమణయ్య, మహబూబ్ బాషా, మంజునాథ ,వార్డు నెంబర్ దాము వాల్మీకి అశోక్, తోట కిషోర్ ,గౌనూరి గోపినాథ్, తాజు ఖాన్ ,పులి మహేష్ రెడ్డి, ఖాన్ ,నారాయణస్వామి, శంకర్ నాయుడు ,రమణ, హనుమంతు రెడ్డి తదితరులు భారీ ఎత్తున ప్రజలుపాల్గొన్నారు

# అమరజీవి త్యాగఫలమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ - ఎమ్మెల్యే. డాక్టర్ పివి సిద్ధారెడ్డి

**కదిరి /తనకల్లు నవంబర్ 1 (జన సూర్య (శ్రీ) :** కదిరి టవర్ క్లాక్ వద్ద అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం 52 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారన్నారు. ఆయన చేసిన త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అన్నారు. అనునిత్యం సత్యం, అహింసా హరిజనోద్ధరణ కోసం కృషి చేశారన్నారు. తమిళుల నుండి అణచివేతకు గురి అవుతున్న తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరంతర పోరాటం చేసి ఆంధ్రులు ఆరంభ సూరులు కారు అని నిరూపించారన్నారు. గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో నడుస్తూ, బడుగు బలహీన వర్గాల కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు , వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు,



అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు.

# స.హ. చట్టాన్ని ఎక్కుపెట్టు అవినీతిపరుల భరతం పట్టు - డాక్టర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్

**గుంతకల్ టౌన్ నవంబర్ 1 (జనసూర్య (శ్రీ):** సహ చట్టాన్ని విస్మరిస్తే 25000 జరిమానా మరియు జైలుఅని సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ఉర వకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు నిర్వహించిన సహ చట్టం పై విద్యార్థిని విద్యార్థులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఆయన పాల్గొని ప్రసంగిస్తూ సహ చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు కావస్తున్న పరిపాలనలో పారదర్శకత అధికారుల్లో జవాబుదారీతనము లేకపోవడం దౌర్భాగ్యం అని, దీనికి ప్రధానమైన కారణం సహ చట్టాన్ని ప్రతి పౌరుడు విని యోగించుకోకపోవడమేనన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని వజ్రా యుధంగా వాడుకున్నట్లయితే ప్రభుత్వ కార్యాలయాల్లో నిధుల ను దుర్వినియోగం చేస్తున్న అధికారులపై సహ చట్టం ఎక్కువ పెడితే అది వారి పట్ల పాలిట యమపాశంగా మారుతుందం న్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి సమాచారం కోరినప్పుడు దరఖాస్తుదారులను సమాచారం మీకెందుకని అధికారులు దరఖాస్తుదారాన్ని అడగరాదని దరఖాస్తుదారిని ఇ బ్బంది పెడితే అలాంటి వాళ్ళని జైల్లో పెట్టించొచ్చున్నారు. కో రిన సమాచారం సకాలంలో ఇవ్వకుంటే ఆంధ్రప్రదేశ్ సమా చార కమిషన్ కమిషన్ నుండి 25 వేలు జరిమానా కూడా వే యడం జరుగుతుందన్నారు. సహ చట్టం పై అవగాహన పెంపొందించుకొని అవినీతి ప్రక్షాళనకు ప్రతి ఒక్కరూ న డుం బిగించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు హొన్నూరప్ప, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ షౌకత్ ఆలీ, ఉరవకొండ ని యోజకవర్గం అధ్యక్షులు ఎంపి టిసి వన్నూరు సాబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మమత తదితరులు పాల్గొ న్నారు. అలాగే విశ్రాంత ఉద్యోగుల భవనము నందు సమా చార హక్కు పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో కార్యకర్తల సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ని యోజకవర్గ నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది అధ్యక్షులుగా జి వన్నూరు సాబ్. ప్రధాన కార్యదర్శిగా కపత్రా జాఫర్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, శివప్రసాద్, సహాయ కార్యదర్శులుగా లాలూ సాబ్, ధనుంజయ, ట్రెజరర్ గా కొత్త రవి, కమిటీ నబి రసూల్, శర్మాస్, స్వామి, ముంతాజ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.




# రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు అవసరం

ద్విసభ్య కమిటీ సభ్యులు



**బుక్కరాయసముద్రం నవంబర్ 1 (జనసూర్య(శ్రీ):** రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ చంద్రబాబు నాయుడు ఎంతో అవసరమని ద్విసభ్య కమిటీ సభ్యులు పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రంలో ద్విసభ్య కమిటీ సభ్యులు గౌరయ్య కాలనీ లో బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారంటీ రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముంటి మడుగు కేశవరెడ్డి మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి ఆలం నరస నాయుడు పర్వతనేని శ్రీధర్ బాబు మాట్లాడుతూ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000 రూపాయలు,ఆడబిడ్డనిధి క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతొ ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ లు , అందజేస్తారన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కల్పించారన్నారు.20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి 1,22,000 రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్,నారాయణ స్వామి యాదవ్,లక్ష్మి నారాయణ, యస్ నారాయణస్వామి, కేశన్న, ఎర్రినాగప్ప, మల్లికార్జున రెడ్డి మాండ్లి అదిశేషయ్య, నరేంద్ర యాదవ్,చితంబరి,గోపాల్ నాయుడు, కేశవరెడ్డి, బాబయ్య చెరికూరి నారాయణ స్వామి,భూషి శే,షు బాబావలి,రంగమ్మ విజయలక్ష్మి,గుర్రప్ప,వడ్డే రామకృష్ణ టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం 10 వ వార్డు ఇంచార్జ్ రాయల్ వెంకటేష్



**గుంతకల్లు నవంబర్ 1 (జన సూర్య (శ్రీ ) :** గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసన సభ్యుడు ఆర్. జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణం 10వ వార్డు నందు క్లస్టర్ ఇంచార్జ్ హనుమంత మరియు 10వ వార్డు ఇంచార్జ్ రాయల్ వెంకటేష్ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ -భవిషత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి వార్డులోని ఇంటింటికి తిరిగి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు కి ఓటు వేసి ముఖ్యమంత్రిని చ ెయ్యాలని తద్వారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మినీ మేనిఫెస్టో లో చెప్పిన విదం గా ఆ కుటుంబానికి వచ్చే సంక్షేమ కార్యక్రమాలను వివరించి మినీ మేనిఫెస్టో లో చెప్పిన పథకాలకు గ్యారెంటీ ఇస్తూ 10వ వార్డు నందు ప్రచారం చేశారు ప్రవీణ్, ఛాలెంజీ, దత్తు, వేణు, శేఖర్ , 10వ వార్డు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వనంగా కమలాపురం రహదారి, గ్రామస్థులు ఆందోళన



పాటించుకొని ఎంపీపీ జడ్పీటీసీ మండల అధికారులు

**అనంతగిరి (అల్లూరి జిల్లా) నవంబర్ 01 (జన సూర్య (శ్రీ):-** అనంతగిరి మండలం ఎగు వశోభ పంచాయతీ కమలాపురం జాంగూడ గ్రామానికి రాక పోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు సరైన రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురివుతున్నామని సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుకుంటున్నాం ఇదే విషయం పై జిల్లా కలెక్టర్ వారికీ పిర్యాదు చేయనున్నామని ఒకప్రకటలో పేర్కొన్నారు అలాగే మండల కేంద్రం నుండి సరిగా మూడు కిలో మీటర్లు కుడా రోడ్డు వేయలేని ప్రజా ప్రతినిధులు మన మండలం లో ఉండడం చాలా బాధాకరం అన్ని గ్రామస్థులు మండిపడ్డారు.ఈ కార్యక్రమం తెదేపా యూత్ సెక్రెటరీ సోమెల గురుమూర్తి పాంగీ చిన్నరావు సోమెల మధు సురేష్ పాల్గున్నారు.

## ఘనంగా ఆంధ్ర అవతరణ దినోత్సవం



**మడకశిర నవంబర్ 1 (జనసూర్య (శ్రీ) :** పట్టణంలోని సాయి నగర్ సచివాలయం నందు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర కోసం పోరాటం చేసిన అమరజీవి శ్రీ పత్తి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాటి పరిస్థితులు మరియు ప్రత్యేక సమైక్యాంధ్ర కోసం చేసిన పోరాటాన్ని మరవలేమన్నారు. తన ప్రాణ త్యాగం ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కు రావడానికి ఎంతో దావతం చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి మృతి



**మడకశిర నవంబర్ 1 (జన సూర్య (శ్రీ )** అమరాపురం మండలం పరిధిలోని గ్రామపంచాయతీ ఉప్పరట్టి గ్రామానికి చెందిన సుశీలమ్మ సీతారాం దంపతుల కుమారుడు సతీష్ అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాలేజీకి ప్రతిరోజు పోవాలని తల్లిదండ్రులు ఆ విద్యార్థి సతీష్ మందలించడంతో పురుగుల మందు తాగాడు చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో దీనిపై పూర్తి వివరాలు పోలీస్ దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో కందికుంట





**కదిరి /తనకల్లు నవంబర్ 1 (జన సూర్య (శ్రీ) :** కదిరి పట్టణం లో 24వ వార్డు లో ప్రతి ఇంటి తలుపు తడ్తూ డోర్ టు డోర్ వెళ్లి ప్రజలకు మినీ మేనిఫెస్టో అంశాలను వివరిస్తూ బాబుతో నేను కరపత్రాలను పంచతు చంద్రబాబు పై పెట్టిన అక్రమ అరెస్ట్ పై వైసిపి ప్రభుత్వం చేస్తున్న కక్ష పూరిత రాజకీయాల గురించి ప్రజలకు వివరిస్తూ బాబు ష్యురిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ ప్రోగ్రామ్ లో పాల్గొన్న కదిరి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కందికుంట వెంకటప్రసాద్ .మరియు పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ 24వ వార్డు కౌన్సర్ %c% యూనిట్ ఇంచార్జి ఆల్ఫా ముస్తఫా ,క్లస్టర్ ఇంచార్జి క్లస్టర్ రెడ్డిబాష,బూత్ ఇంచార్జి బాబావలి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొలిమి అమీన్. భాస్కర్,పీరా ,హైదర్,ఖతాబ్, కొలిమి మున్న,ఎజాజ్,కొలిమి హిదాయతుల్లా,తదితరులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ పీఠిక పై విద్యార్థులకు అవగాహన

**గుంతకల్లు టౌన్ నవంబర్ 1 (జనసూర్య (శ్రీ):** భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మాస ఉత్సవాలలో భాగంగా భారత రాజ్యాంగ పీఠిక పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ లోని ప్రాథమిక పాఠశాల యందు భారత రాజ్యాంగ పీఠిక పఠన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ అవగాహన వేదిక సంస్థ అధ్యక్షులు ఏ.చంద్రశేఖర్, కన్వీనర్ కో కన్వీనర్లు రామకృష్ణ వేణుగోపాల్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి పీఠిక హృదయం లాంటిదని భారత రాజ్యాంగాన్ని మొత్తం చదవలేని వారు కనీసం పీఠికను చదవడం ద్వారా భారత రాజ్యాంగ విశిష్టత తెలుసుకోవచ్చు అన్నారు పిల్లలు తమ పసితనము నుండి భారత రాజ్యాంగం పైన అవగాహన కలిగి ఉంటే భారతదేశం భవిష్యత్తు అద్భుతంగా ఉంటుందని అన్నారు. భారత రాజ్యాంగంలో హక్కులు బాధ్యతలు గురించి ఉందని ప్రతి పౌరుడు తన బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చినప్పుడే హక్కుల గురించి మాట్లాడే అర్హత ఉంటుంది అన్నారు. అలాగే



వీటిలోని పదాలైన సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర పదాలను మరియు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం లను గురించి వివరించడం జరిగింది.అనంతరం విద్యార్థుల చేత పీఠిక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్ పంకజ మరియు భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళ అధ్యక్షురాలు జింకల సరస్వతి సీనియర్ సభ్యులు పప్పూరి చిట్టి. బి. బాలరాజు, టీ. ఆనంద్ రాజు,బి.రామాంజనేయు లు, ఎస్.నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు రాజ్ కుమార్, మానస, లాలెప్ప, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా ఆంధ్ర అవతరణ దినోత్సవం

**హిందూపురం టౌన్ నవంబర్ 1. (జన సూర్య (శ్రీ)** హిందూపురం పట్టణంలోని పరిగి రోడ్డు నందు ఏం హెచ్ ఇనాయత్ ఉల్ల కార్యాలయంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర కోసం పోరాటం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏం హెచ్ ఇనాయత్ ఉల్ల మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆనాటి పరిస్థితులు మరియు ప్రత్యేక సమైక్యాంధ్ర కోసం చేసిన పోరాటాన్ని మర వలేమన్నారు. తన ప్రాణ త్యాగం ప్రత్యేక ఆంధ్రప్ర దేశ్ కు రావడా నికి ఎంతో దావతం చేసిం ది అన్నా రు. ఈ కార్యక్రమంలో ఆబిద్,రెహమాన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంజునాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు టౌన్ నవంబర్ ( 1 జనసూర్య (శ్రీ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం యువ నాయకులు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి క్యాంప్ ఆఫీస్ నందు కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతిరెడ్డి చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వైకాపా యూత్ లీడర్స్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త తనయుని వివాహ కార్యక్రమంకు 10000/లు



ఆపదలో ఉన్న కార్యకర్త కు ఆర్థికసాయం చేసిన జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు, రామలింగారెడ్డి .

**బుక్కరాయసముద్రం నవంబర్ 1 ( జన సూర్యా (శ్రీ) :** తెలుగుదేశం పార్టీ నిరుపేద కార్యకర్తకు మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.మండలం లోనిచెన్నంపల్లి గ్రామనికి చెందిన టీడీపీ కార్యకర్త వడ్డే మారుతీ కుమారుని వివాహకార్యక్రమంకు ?10000/- రూపాయలు ఆర్థికసాయం చేశారు. ఆపదలో ఉన్న నిరుపేద టిడిపి కార్యకర్తలకు మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి అండగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు మల్లికార్జున రెడ్డి , వడ్డే అంజి , రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పథకాల అమలులో... జిల్లాలోని మండలాన్ని ముందు పీఠాన వుంచడానికి కృషి.

-పదవి బాధ్యతలును స్వీకరించిన ఎంపీడీవో....

-జి ,లక్ష్మీనారాయణ.



**కుందుర్పి, నవంబర్,1, (జనసూర్య శ్రీ):-** ప్రభుత్వం అమలు పరస్తున్న వివిధ అన్ని పథకాల అమలులో పారామీటర్స్ అమలు లోను జిల్లాలోనే కుందుర్పి మండలాన్ని ముందు పీఠాన వరసలో ఉంచడానికి కృషి చేస్తానని, నూతన ఎంపీడీవో జి ,లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం నూతన ఎంపీడీవో జి లక్ష్మీనారాయణ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పదవి బాధ్యతలను స్వీకరించారు. ఆయన గతంలో నార్పల మండలంలో విధుల నిర్వర్తించారు. అక్కడనుండి పదోన్నతి పైన బదిలీ అయ్యి కుందుర్పి మండలానికి ఎంపీడీవో గా నియమితులయ్యారు. ఇక్కడ ప్రస్తుతం పని చేస్తున్న ఎంపీడీవో, కె, వెంకట నాయుడు బ్రహ్మసముద్రం మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోను కు స్థానిక ఎంపీపీ, జడ్పిటిసి, గ్రామ సర్పంచులు ,ఇతర ప్రజాప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మండల అభివృద్ధికి మండల ప్రజలను ప్రజా ప్రతినిధులను పాత్రికేయులను కలుపుకొని మండల పూర్వభివృద్ధికై ముందుకు కొనసాగుతానని తెలిపారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయ పరిధిలోని సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి, తన శక్తి మేరకు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృషి చేస్తానని వివరించారు.

# రాష్ట్ర వాటర్ షెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్‌తో యువనేత వై. భీమరెడ్డి బేటి

**గుంతకల్లు టౌన్ నవంబర్ 1 ( జనసూర్య శ్రీ):** విజయవాడలో మంగళవారం యం.యల్.సి. వై.శివరామి రెడ్డి తనయుడు వైఎస్ఆర్సిపి యువ నేత, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై భీమ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటర్ షెడ్ దేవలోప్మెంట్ డైరెక్టర్ పి.వి.ఆర్.యం. రెడ్డితో ఆయన కార్యాలయములో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వై భీమ రెడ్డి 2019 వ సంవత్సరం నుండి "వాటర్ షెడ్ ఫారం ఫండ్స్" క్రింద రైతులు తమ పొలాల్లో పనులు చేసుకున్నారని, ఆ పనులకు రైతులకు ప్రభుత్వము చెల్లించాల్సిన నిధులు నేటి వరకు రైతులకు జమ చేయలేదని, ఇలా అనంతపురము జిల్లా ఉరవకొండ గుంతకల్లు, నియోజకవర్గాలలో వేలాది మంది రైతులకు ఈ పనులకు సంబంధించిన మొత్తాలను చెల్లించాల్సి ఉందన్నారు. నిధులను వెంటనే రైతుల ఖాతాల లోకి జమ చేయాలని ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటర్ షెడ్ దేవలోప్మెంట్ డైరెక్టర్ పి.వి.ఆర్.యం. రెడ్డిని ప్రత్యేకంగా కోరడం జరిగింది. అంతే కాకుండా ఇలా రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు చెల్లించాల్సిన మొత్తాలను వెంటనే చెల్లించి వారికి న్యాయము చెయ్యాలని కోరడం జరిగినది. దీనికి స్పందించిన రాష్ట్ర వాటర్ షెడ్



దేవలోప్మెంట్ డైరెక్టర్ ఈ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని, సంబందిత నిధులను వెంటనే మంజూరు చేసి రైతుల ఖాతాలలో జమ చేస్తామని తెలిపారు. వాటర్ షెడ్ క్లస్టర్ కార్యాలయం పునరుద్ధరించాలని వినతి కూడా ఇచ్చారు. ఉరవకొండ నియోజకవర్గం లోని ఉరవకొండ , విడపనకల్ మండలాలకు సంబంధించిన వాటర్షెడ్ మేనేజ్మెంట్ క్లస్టర్ కార్యాలయాన్ని ఉరవకొండ నుంచి తొలగించి కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేయడం పట్ల యువనేత వై. భీమ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యాలయం వెంటనే తిరిగి ఉరవకొండ పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఉరవకొండ, విడపనకల్ మండలాలలోని వివిధ గ్రామాలలో నివసిస్తున్నటువంటి రైతులు కళ్యాణదుర్గం వెళ్లి క్లస్టర్ కార్యాలయంలో పనులు చేయించు కోవాలంటే తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. గతంలో ఏ విధంగా అయితే ఉరవకొండలో క్లస్టర్ కార్యాలయం ఉన్నదో ఆ కార్యాలయం తిరిగి ఉరవకొండలో ఏర్పాటు చేయాలని, ఇది అత్యంత ప్రాధాన్యమైనటువంటి అంశంగా భావించి చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ కి విన్నవించారు. జిల్లా అధికారులనుండి నివేదికలు తెప్పించుకొని వెంటనే క్లస్టర్ కార్యాలయం ఉరవకొండలో ఏర్పాటు చేస్తామని డైరెక్టర్ తెలుపడం జరిగింది.

## డోన్, ప్యాపిలి లను కరువు మండలాలుగా ప్రకటించాలి



**డోన్: నవంబర్ 01: (జనసూర్య శ్రీ) :** డోన్ కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధానకార్యదర్శి,డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి డోన్,ప్యాపిలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని,డోన్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి ఆధ్వర్యములో స్థానిక డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారికి, స్థానిక తహశీల్దార్ విద్యాసాగర్ కు సంయుక్తంగా వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంద్రప్రదేశ్ ప్రభుత్వం నిన్నటి దినం వివిధ జిల్లా ను కరువు మండలాలు గా ప్రకటించింది, అందులో నంద్యాల జిల్లాలోని డోన్ ,ప్యాపిలి మండలాలను కరువు మండలాలు ప్రకటించక పోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ,అధికారులు నిర్లక్ష్యం చేసి ఈ మండలలా రైతులను దగా చేసిందని, పత్తి, వేరుశెనగ, కంది, ఆముదం, ఉల్లి, మిర్చి, ఉద్యానవన పంటల రైతులు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల మొత్తం ఎండిపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, పంట పెట్టుబడి కోసం బ్యాంకుల్లో మరియు కొంతమంది రైతులు ప్రవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర అప్పుచేసి పంట వేయడం జరిగిందని, అయితే ఇప్పుడు పంట పూర్తి స్థాయిలో రాక పోవడం తో ఈ మండలలోని రైతులు నిరాశలో నిస్పృహ లలో అప్పులు ఎలా తీర్చాలో తెలియక తీవ్ర ఆందోళన చెందుతున్నారని,ఈ ప్రాంత రైతుల ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడిందని ,ఇక్కడి స్థానిక అధికారులు, మంత్రి ఇక్కడి పేద రైతుల పరిస్థితి గమనించలేదనిఈమండలాలతోపాటు,బేతంచెర్ల మండలాల రైతులు అందరూ ఓట్లు వేసి గెలిపిస్తే మంత్రి మాత్రం కేవలం మీ మండలాన్ని మాత్రమే కరువు మండలంగా ప్రకటించుకోవడం మా మండలాల రైతులను కించపరచారని, ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారని, ఈ ప్రాంతములో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని,వారి తల్లిదండ్రులు చేసిన అప్పులు తీర్చుకోవడానికి తల్లిదండ్రులతో కలసి ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారు

## చంద్రబాబుతోనే రాష్ట్రానికి భవిష్యత్తు సివేరి దొన్ను దొర



**అనంతగిరి (అల్లూరి జిల్లా) నవంబర్ 1 (జన సూర్య శ్రీ):-** నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రానికి భవిష్యత్తు అని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సివేరి దొన్ను దొర అన్నారు. అంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ దింశారాయి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని దొన్నుదొర ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దొన్ను దొర మాట్లాడుతూ జగన్ విధ్వంసపాలను ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారని అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నారు. జగన్ పాలనలో ఏ ఒక్కరోజూ సంతోషంగా లేరని ఒకపక్క సంక్షేమ పథకాల రూపంలో ఒక చేత్తో ఇస్తూనే... మరో చేత్తో అధిక ధరల రూపంలో తీసేసుకుంటున్నారని విమర్శించారు. సంపద సృష్టి లేకుండా తాయిలాలు పంచుకుంటూ పోతే రాష్ట్రానికి భవిష్యత్తు ఉండదని ఆయన ఎద్దేలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవకాశం ఉందని జగన్ దిగిపోతే తప్ప రాష్ట్రాన్ని కాపాడలేమని ఆయన అన్నారు. జగన్ తో రాష్ట్రానికి నష్టమని చంద్రబాబుతోనే అందరికీ భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ సారా రాంబాబు, తమ్మయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు భీమన్న దొర , అప్పన్న వార్డు మెంబర్ ఏర్రిబాబు, ఈశ్వరరావు, బంగారయ్య, అడారి దేముడు, అంగరయ్య, చంటి, ఏర్రిబాబు, సింహాద్రి దొర, కార్యకర్తలు దేముడు, వాసు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలు .



**లక్కిరెడ్డిపల్లె: నవంబర్ 1 , (జనసూర్యశ్రీ) :** జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతలలో నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర భవన ప్రారంభంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి రెడ్డెయ్య, సర్పంచ్ రమణయ్య,ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ విజయ భాస్కర రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి ,సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని సేవలను పొందాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను ,మందులను అందించడం జరుగుతొందన్నారు అంతేకాక గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందుబాటులో వుండి రైతులకు అవసరమైన సలహాలు , సూచనలతోపాటు అవసరమైన ఇతర సేవలను అందించడం జరుగుతొందన్నారు. వెలిగల్లు ద్వారా ప్రతి చెరువుకు నీరు చేరడంతో రైతులు పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం ఉండడంతో స్థానిక రైతులు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, ఎంపీటీసీలు జగన్ మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్ లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు కొండారెడ్డి, దియ్యల సుబ్బయ్య, నారాయణ రాజు, ఉప్పు శ్రీను,మట్లి ర్డెయ్య, జయరాం,ఓబుల్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,సీతారామ రాజు, డీలర్ సుబ్బరాయుడు, రమేష్,శేఖర్,వాసుదేవ రాజు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది, వలంటియర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



**డి.హిరేహాల్ నవంబర్ 1 (జనసూర్యశ్రీ) :** మండల పరిధిలోని హెచ్,సిద్దాపురం గ్రామము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు సిద్దాపురం, హెచ్ ఎస్ తండా, మలపనగుడి గ్రామాలలో గతంలో ఇక్కడ పనిచేసిన ఉపాధ్యాయురాలు ఉమాదేవివృత్తి రీత్యా వేరే ప్రాంతానికి బదిలీపైవెళ్ళారు.గురువారం పాఠశాలలో 1వ నుండి 5 వ తరగతి వరకు చదివే విద్యార్థులకు తన సొంత నిధులతో దాదాపు 250 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ లను పంపిణీ చేశారు.గతంలో తన ఆరోగ్యం భాగలేనప్పుడు తనకు అండగా ఉండి తన భాగోగలను చూసుకున్న గ్రామస్తురాలు ఉమకాంతమ్మ అనే మహిళకు తన సొంతం నిధులతో చెవులకు కమ్మలను సహాయం చేశారు ఉపాధ్యాయులకు పూల మాలలు వేసి శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో,మండల వైసిపి కన్వీనర్ ఎం. వన్నురు స్వామి , గ్రామ పంచాయతీ సర్పంచ్ రుద్రష్,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కాంత రాజ,రామాంజినేయులు,అయ్యన్న, వన్నురప్ప, హనుమంత రాయుడు, జయశ్రీ,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు

## సమరసత సేవా ఫౌండేషన్ హిందూ సమ్మేళనాలు.



**డోన్: నవంబర్ 01: (జనసూర్య శ్రీ) :** సమరసత సేవా ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో హిందూ సమ్మేళనాలు జరపాలని స్వామీజీలు నిర్ణయించారు. అందులో భాగంగా నంద్యాల జిల్లాలో 30 మండలాలలో ఈ క్రింది తేదీలలో సమ్మేళనాలు జరపాలని అందులో భజన బృందాలు వివిధ ధార్మిక సంస్థలు అచల సిద్ధాంత భజన బృందాలు ప్రతి హిందువును కలుపుకొని సమ్మేళనాలు విజయవంతం చేయాలని జిల్లా సహా కన్వీనర్ పత్తి నాగ మోహన్ రెడ్డి , జిల్లా ధర్మ ప్రచారక్,దాసరి శ్రీనివాసులు, ప్యాపిలి మండల సమావేశంలో భజన బృందాల వారికి తెలియజేశారు. సమావేశంలో పాల్గొన్నారు. చిన్న బోయిన వెంకటరాముడు మెట్టుపల్లి, ఆదోని ఈశ్వరయ్య , బావి పల్లె సుంకన్న, సప్తగిరి గ్రామం వెంకట్రాముడు, మురారి సత్యనారాయణ,జలదుర్గం సూర్యనారాయణ ఈ సమావేశంలో పాల్గొన్నారు. మండలం వారీగా తేది వివరాలు 17న,ప్యాపిలి 12 న,డోన్,13 బనగానపల్లి,18నరుద్రవరం 20న బండి ఆత్మకూరు,24న, కొలిమిగుండ్ల 10న జూపాడు బంగ్లా 16నఆళ్లగడ్డ 30న కోవెల కంంట్ల హిందూ సమ్మేళనం జరుగుతుంది అన్నారు.

## రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన తెలుగు తమ్ముళ్లు



**కనేకల్ నవంబర్ 01(జన సూర్య శ్రీ) :** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్ పై విడుదలైన సందర్భంగా. ప్రభుత్వ ఆసుపత్రి కనేకల్ క్రాస్ ఆర్ డి టి ఆసుపత్రి తో రోగులకు కనేకల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం బ్రెడ్లు. పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా సభ్యుడు వేలూరి మరియప్ప మాట్లాడుతూ. నారా చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్ పై మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులంతా హర్షం వ్యక్తపరిచారు అన్నారు. ఈ శుభ సందర్భమున సుమారుగా 3 వందల మంది రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశామన్నారు. నిజాయితీగల తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకుండా 53 రోజులు పాటు జైల్లో పెట్టారన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన నాయకుడు దేనికి భయపడడు అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప. క్లస్టర్ ఇంచార్జి ఆనంద రాజులు ఎస్కే మల్లికార్జున. రైతు డిపో చాంద్ భాషా. బి టి రమేష్. ఆదినారాయణ నాగరాజు శరబన్న గౌడ. అశోక్. మిల్ చంద్రశేఖర గుప్తా. వన్నా రెడ్డి.కృష్టప్పా. వెంకటేష్ చౌదరి. నాగభూషణం. గోపాల్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**లక్కిరెడ్డిపల్లె: నవంబర్ 1, (జనసూర్యశ్రీ) :** మండల విద్యా వనరుల కేంద్రం లక్కిరెడ్డిపల్లెలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి చక్రే నాయక్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం జరుపుకోవడంఆనందదాయకమని అన్నారు ఆంధ్ర రాష్ట్ర కోసం మహనీయులు పొట్టి శ్రీరాములు 58రోజులు నిరవధిక నిరాహార దీక్ష చేసి అసువులుబాశారు. ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈనాటి యువత ఇటువంటి గొప్ప వారి జీవితాన్నిఆదర్శంగా తీసుకొని దేశభక్తిని పెంపొందించుకొని దేశం కోసం పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకట్రామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం నరసింహులు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థి ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్య...

-విద్యార్థి మృతికి సంతాప సూచికగా పాఠశాలకు సెలవు.

-విద్యార్థి మృతి తో నేటి పర్యవంతం చెందిన తల్లిదండ్రులు.



**కుందుర్పి నవంబర్ 1 (జనసూర్య శ్రీ ):-** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని కరిగానపల్లి గ్రామంలో బుధవారం ఉదయం సమయంలో ఆరవ తరగతి విద్యార్థిని గొల్ల ,బొమ్మ లింగ ( 12) వీరి ఇంటిలో ఇంటిలో ఎవరు లేని సమయంలో గుర్తించి మంచం ప్లాస్టిక్ పట్టితో తీరుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన జరిగింది. ఈ ఘటన పైన గ్రామస్తులు, కుటుంబ సభ్యులు , పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఇలా. కరి గాని పల్లి గ్రామానికి చెందిన గొల్ల ,జయమ్మ , భర్త ఈరన్న లు కలరు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒకే ఒక కుమారుడు బొమ్మలింగ కలరు. బొమ్మలింగ నాన్నకు 5 ఎకరాల పొలం కలదని ,పొలాన్ని ఇతరులకు గుత్తకు ఇచ్చి, కూలిచే జీవనం చేస్తున్నారు. కాగా ఈ విద్యార్థిని అదే గ్రామంలో ఆరవ,వ,తరగతి విద్యాభ్యాసం చేస్తున్నాడు. ఈ క్రమంలోనే విద్యార్థికి ప్రతిరోజు పాఠశాలకు వెళ్లే సమయానికి రూ,20 లు రూ,30,లు నుండి రూ 50 రూపాయలు దాకా నిత్యకృత్యంగా డబ్బు తల్లిదండ్రులు ఇవ్వాల్సి ఉంది. బుధవారం ఉదయం సమయంలో విద్యార్థికి డబ్బు ఇవ్వాలని తల్లిదండ్రులను కోరారు దీంతో నాన్నతో డబ్బు చిల్లర లేకపోగా 500 రూపాయల నోటు కలదుని , గ్రామంలోకి పోయి నోటుకు చిల్లర తెస్తామని వెళ్లి వచ్చేలాగా. తద్వారా 12 ఏళ్ల విద్యార్థిని మనస్సు కలత చెంది ఉరివేసుకొని బలవన్మరణం చెందినట్టు బాలుడు తండ్రి ఈరన్న పోలీసులు ఫిర్యాదు చేశారు.వెంటనే విద్యార్థి నాన్న ఇంటికి రాగానే కొడుకు ఉరివేసుకోగా ఈ ఘటన తిలకించి వెంటనే వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందారని నిర్ధారించారు. బొమ్మలింగ మృతితో కుటుంబ సభ్యులు బంధువులు కన్నీటి పర్యవంతం చెందారు. మృతుడికి సంతాప సూచికంగా పాఠశాలకు సెలవు ప్రకటించి ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం వ్యక్తం చేశారు. వెంటనే ఈ ఘటనపై పోలీసులకు సమాచారం చేరవేగా, సంఘటన స్థలాన్ని పోలీసుల సందర్శించి మృతుడి భౌతికాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణ్ దుర్గం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థి ప్రమాదవశాత్తు మృతి చెందాడని సామాజిక మధ్యమలలో ఈ వార్త హల్చల్ చేసింది. స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కులన్న తండ్రి గొల్ల, ఈరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి



**మదనపల్లి నవంబర్ 1 (జనసూర్య శ్రీ ) :** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చిత్తూరు ఆర్ అండ్ బి అతిధి గృహంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణం,శాస్త్ర సాంకేతిక,భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలిసి సిటిఎం సర్పంచ్, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పరిశీలకులు ఆనంద పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి మంత్రితో కలిసి ఆనంద పార్థసారథి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ,ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సైంటిస్టులుగా జాబితాలో ముగ్గురు మిట్స్ అధ్యాపకులు



**మదనపల్లి నవంబర్ 1 (జనసూర్య శ్రీ) :** మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల కు చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరం కు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రపంచంలోని టాప్ 2 సైంటిస్టుల జాబితాలో ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ శివయ్య పి. మెహర్ కుల్మాని, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము కు చెందిన దిలీప్ కి ఈ ఘనత లభించిందని ఆయన అన్నారు. పరిశోధన రంగంలో చేసిన కృషికి గాను ఈ ఘనత అభించినట్లు తెలిపారు. ఈ అధ్యాపకులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## పెళ్లి కాదనే మనస్థాపంతో ఉరేసుకున్న యువకుడు



**శెట్టూరు నవంబర్ 1 (జనసూర్య శ్రీ ) :-** శెట్టూరు మండలం, కై రేవు గ్రామానికి చెందిన మాల అభిషేక్, ( 21) అనే వ్యక్తి గత రెండు నెలల నుండి తన ముఖముపై మొటిమలు రావడంతో మొటిమల కోసం వైద్యం తీసుకున్నాడని అయితే మొటిమలు నయం కాకపోవడంతో తనను ఎవరూ పెళ్లి చేసుకోరని ఉద్దేశంతో గురు వారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో తన ఇంట్లో తల్లిదండ్రులు పొలం పనుల నిమిత్తం పొలం కు పోయి ఉండగా ఇంటి నందు ఎవరు లేని సమయంలో బాత్రూం నందు పై కప్పుకు గల ఇనుప పైపుకు తాడుతో ఉరివేసుకుని మరణించడం జరిగింది.. దీనిపై మృతుడి తండ్రి మాల మల్లికార్జున ఫిర్యాదు మేరకు సెట్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డంపింగ్ యార్డ్ తరలించండి



**హిందూపురం టౌన్ నవంబర్ 1(జన సూర్య శ్రీ)** హిందూపురం పట్టణం లో పరిగి రోడ్డు నందు 21వ వార్డు మోతుకపల్లి లో ఉన్న డంప్ యార్డ్ ను ఇప్పటివరకు కొత్తగా కేటాయించిన స్థలానికి తరలించలేదు. జనావాసాల మధ్యలో ఉన్న ఈ డంప్ యార్డ్ లో దుర్గంధం. వెదజల్లుతూ సమీపంలో నివాసం ఉన్న ప్రజల అనారోగ్యానికి కారణమవుతోంది. మున్సిపాలిటీ నిర్లక్ష్యం వల్ల ఆకతాయిలు యార్డ్ వద్ద తరచు నిప్పు పెడుతున్నారు. తక్షణం మున్సిపాలిటీ పాలకమండలి స్పందించి వెంటనే యార్డ్ ను తరలించాలని కమిషనర్ కు ప్రజలు విజ్ఞప్తి చేశారు

## గడువులోపు ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం, నవంబర్ 01 : (జన సూర్య శ్రీ బ్యూరో) :** లిగడువులోపు ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్లో ఈవీఎంలు, వివి ప్యాట్స్ ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం ఎలాంటి తప్పులు లేకుండా ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ సూపర్వైజర్ రవీంద్ర, ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డీపీఓ ప్రభాకర్ రావు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు





**ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు**

**రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి**

**ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి అందించే విధంగా అధికారులు బాధ్యతగా పని చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం, నవంబర్ 01 : (జన సూర్య శ్రీ బ్యూరో) :** ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం అనంతపురం ఏఆర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ కె.హరికృష్ణ ఆధ్వర్యంలోని సాయుధదళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, దేవాదాయ శాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్, ఏడిసిసి బ్యాంక్ చైర్పర్సన్ లిఖిత, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా పొట్టి శ్రీరాములు, తెలుగుతల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి వారు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తీసుకునివచ్చి ప్రాణాలను, వారి కుటుంబాలను లెక్కచేయకుండా మన భవిష్యత్తు, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులుగా నిలిచిపోయారన్నారు. ఆయనకు నివాళులు అర్పించడమే కాకుండా రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాను పేరు మార్చి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా ఏర్పాటు చేయడం ఆయనకి ఇచ్చిన గౌరవం అన్నారు. అలాంటి పొట్టి శ్రీరాములును స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. దేశంలోనే భాషకు ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రాన్ని విడగొట్టినా మన భాషను, సంస్కృతిని కాపాడుకుంటూ ప్రత్యేకతను చాటి చెప్పుకుంటూ స్వతంత్ర రాష్ట్రంగా మనమందరం జీవిస్తున్నామని, ఇది తెలుగు సంస్కృతి గొప్పదనం అన్నారు. దేశ విదేశాల్లో తెలుగువారి ఖ్యాతిని చాటి చెబుతూ సంస్కృతి, సైన్స్ అండ్ టెక్నాలజీ లాంటి ప్రతి ఒక రంగంలోనూ విజయాలను సాధిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఎన్నో రకాల సవాళ్లు ఎదురయ్యాయని, మద్రాసు రాష్ట్రం నుంచి విడిగా రావడం, నిజాం రాష్ట్రాన్ని కలుపుకోవడం, మళ్లీ రాష్ట్రం విడిపోవడం, ఎంతో అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని పోగొట్టుకొని మిగిలి ఉన్న ఆంధ్ర రాష్ట్రంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నా ముందుకు వెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో సముద్ర తీర ప్రాంతం ఎక్కువగా ఉందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తామన్నారు. సమాజంలో సమానత్వం తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఎన్నో రకాల పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, రాష్ట్రంలో ఆర్థికంగా, ఇతర సమస్యలు ఉన్నప్పటికీ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల కింద అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి అందించే విధంగా అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో విలువలను పాటిస్తూ మన బాధ్యతలను నిర్వర్తించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయిన తర్వాత 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడడం జరిగిందని, అప్పుడు తెలుగు భాష మాట్లాడే జిల్లాలను కలిపి ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, విభజన జరిగాక అమరజీవి పొట్టి శ్రీరాములు 50 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకురావడం జరిగిందని, అలాంటి మహనీయులను స్మరించుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవంబర్ ఒకటో తేదీన ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరపాలన్నది చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. సీఎం జగనన్న రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరికీ సమన్యాయం చేస్తూ బడుగు బలహీన వర్గాలందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ ఆనాడు 1953లో అమరజీవి పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కార్యకర్తగా ఉన్నారన్నారు. 1953లో మొదలై 1956 లో నిజాం స్టేట్లు అన్నీ కలుపుకొని ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఒక్కో ప్రాంతానికి ఒక్కో భాష, సంస్కృతి ఉంటాయని, భాషా, సంస్కృతిని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలి అనేది చూసుకోవాలని, చిన్నచిన్న కళలను మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. చిన్నపిల్లలకు కూడా కళలను నేర్పించాలని, కళను, సంస్కృతిని, భాషను మరింత అభివృద్ధి చేయాలన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్, ఏడిసిసి బ్యాంక్ చైర్పర్సన్ లిఖిత తదితరులు మాట్లాడారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :** అనంతపురం డ్యాన్స్ స్టూడియో అర్జున్ భరద్వాజ్ నాట్య బృందం చేసిన భరత నాట్యం, కెజిబివి. కూడేరు చిన్నారులు చేసిన నమో నమో జగతి ఆంధ్రప్రదేశ్, అరవింద్ ఆర్ట్స్ అకాడమీ చిన్నారులు అన్నమయ్య కీర్తన.. అదిగో అల్లదిగో అంటూ చేసిన నృత్యాలు



ఎంతగానో అలరించాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన చిన్నారులు, విద్యార్థులను శాలువా, మెమెంటోతో జిల్లా కలెక్టర్, తదితరులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్ అహ్మద్, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, డిఆర్ఓ గాయత్రి దేవి, అడిషినల్ ఎస్పీలు విజయభాస్కర్ రెడ్డి, హనుమంతు, సెబ్ అడిషినల్ ఎస్పి జి.రామకృష్ణ, ఆర్డీఓ లు గ్రంధి వెంకటేష్, రాణి సుస్మిత, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ సుధారాణి, డిఆర్డిఏ మరియు హౌసింగ్ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, మెప్మా పీడీ విజయలక్ష్మి, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ఇషాన్ బాషా, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వరరెడ్డి, సివిల్ సప్లై ఇన్చార్జి డిఎం నీలమయ్య, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు బాలాజీ, పుణ్యవతి, ఈశ్వరయ్యశెట్టి, విశ్వనాథ్, స్పందన తహసీల్దార్ వాణిశ్రీ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, డిఎస్ఓ శోభారాణి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహ నిశ్శబ్ద బాంబు పేళనుందా!

ప్రపంచవ్యాప్తంగా ప్రతి 10 మందిలో ఒకరు మధుమేహ రుగ్మతను అనుభవిస్తున్నాని, ప్రపంచ జనాభాలో దాదాపు 550 మిలియన్ల జనులు డయాబెటిస్ వలలో పడ్డట్లు తేలింది. 2030 నాటికి 643 మిలియన్ల వరకు డయాబెటిస్ వ్యక్తుల సంఖ్య చేరుతుందని అంచనా వేశారు. మధుమేహ రుగ్మత అధికంగా కలిగిన దేశాల్లో చైనా, ఇండియా, పాకిస్థాన్, అమెరికా, ఇండోనేషియా, బ్రెజిల్, మెక్సికో, బంగ్లాదేశ్, జపాన్, ఈజిప్ట్‌లు ఉన్నాయి. భారత జనాభాలో 11.4 శాతం మంది, అనగా 10.13 కోట్ల జనం మధుమేహ రుగ్మతతో బాధ పడుతున్నారని, వీరికి తోడుగా మరో 15.3 శాతం జనాభా, అనగా 13.6 కోట్ల భారతీయులు డయాబెటిక్స్ సమస్యకు దగ్గరవుతున్నారనే ఆశ్చర్యకర అధ్యయనాంశాలు మనల్ని భయం గుప్పిట్లోకి నెట్టేస్తున్నాయి. దీనికి తోడుగా 28.6 శాతం జనాభా స్థూలకాయ ఉచ్చులో భారంగా బతుకులు వెళ్లదీస్తున్నట్లు తేలింది. టైప్-1 డయాబెటిస్ వల్ల క్లోమ గ్రంధి ఉత్పత్తి చేయడంలో విఫలమవుతుంది. ఇది 10 నుంచి 25 ఏండ్ల లోపు పిల్లల్లో/యువకుల్లో కనిపిస్తుంది. శరీరంలో చక్కరలను అదుపు చేసే క్లోమ గ్రంధి తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయని యెడల టైప్-2 డయాబెటిస్ రుగ్మత వస్తుంది. ఇది 30 ఏండ్లు దాటిన వారిలో అధికంగా కనిపిస్తుంది.

ప్రతి ఏట నవంబర్ నెలను "మధుమేహ అవగాహన మాసం (నవంబర్ - డయాబెటిస్ అవేర్‌నెస్ మంత్-2023)"గా పాటిస్తూ డయాబెటిస్ రుగ్మత పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, డయాబెటిస్ రుగ్మతతో ముడిపడివున్న ఇతర వ్యాధుల పట్ల విషయ పరిజ్ఞానాన్ని కల్పించడం, మధుమేహం రాకుండా జాగ్రత్తలతో పాటు జీవనశైలి మార్పులను తెలియజేయడం లాంటి అంశాలను ప్రజల దరికి చేర్చడం ఈ మాసంలో జరుగుతుంది. డయాబెటిస్ మాసాన్ని "బ్లూ సర్కిల్"ను ఉపయోగించి సూచిస్తారు. అప్పుడే పుట్టిన బిడ్డ బాటిల్ ఫీడింగ్ నుంచి నుంచి నూరేళ్ల పండుటాకుల నోట్లో నానే చిప్స్/శీతలపానీయాల వరకు అందరూ బ్రెవరేజస్/ప్రాసెస్డ్/ప్యాకెట్/జంక్ ఫుడ్స్ వాడడం ఫాషనై పోయింది. నేటి వాణిజ్య మాల్స్‌లో దొరికే ప్రాసెస్డ్ ఫుడ్ ప్యాకెట్లను కొనుగోలు చేయడానికి క్యూలు కడుతున్నారు. ఎంఎన్‌సి మాల్స్‌లో ప్రాసెస్డ్ ఫుడ్ ప్యాకెట్లను 'బై వన్ గెట్ వన్ ఫ్రీ' లాంటి ఆకర్షణీయ ప్రకటనలతో వినియోగదారులను బుట్టలో వేసుకుంటూ విషతుల్య ఆహార పదార్థాలను బాహాటంగానే అమ్ముతున్నారు, కొనే వెర్రి జనం కొంటూనే ఉన్నారు. ఇదే సరళి ఇంకా కొనసాగితే జీవనశైలి రుగ్మతల ఉప్పెనలో అధిక శాతం జనులు కొట్టుకుపోవలసిందే అని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం విశ్వవ్యాప్తంగా మానవాళి, ముఖ్యంగా నేటి ఆధునిక యువత మితిమీరిన ప్రాసెస్డ్ ఆహారాలు(అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్), శీతలపానీయాలకు బానిసలుగా మారడంతో సాంప్రదాయ పోషకాహారానికి దూరం జరుగుతూ తమ అనారోగ్యాలను తామే ఆహ్వానిస్తున్నారు. డిజిటల్ నరుడు కార్బొనేటెడ్ డ్రింక్స్, చిప్స్, కృత్రిమ పండ్ల రసాలు, నూడుల్స్, కుక్కీస్,పిజ్జాలు, బర్గర్లు, ప్రాసెస్డ్ మీట్/చికెన్, శిశువుల శక్తి పొడులు, ఐస్ క్రీమ్స్, బేకరీ ఉత్పత్తులు, ఎనర్జీ బార్స్, చాకొలేట్స్, జంక్ ఫుడ్స్, ఇనిస్టంట్ ఫ్రైడ్ ఫుడ్స్ లాంటి రుచుల వెంట పరుగు తీస్తూ బిపీ, షుగర్, అధిక శరీర బరువు లాంటి జీవనశైలి రుగ్మతల వలలో పడుతూ రేపటి ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. అల్ట్రా-ప్రాసెస్డ్ ఆహారాల్లో అధిక లవణం, చక్కర, కొవ్వులు ఉండడంతో మధుమేహ రుగ్మతలను కొనితెచ్చుకుంటున్నారు. నేటి కుటుంబాల పెద్దలు 10 శాతం ప్రాసెస్డ్ ఫుడ్స్‌కు అలవాటు పడితే వారిలో టైప్-2 మధుమేహం వచ్చే అవకాశాలు 15 శాతం పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్స్ తయారీలో ఆకర్షణ, నిలువ ఉండడానికి పలు రకాల అనారోగ్యాలకు కారణమయ్యే కాస్మటిక్ అడిటివ్స్, రంగులు, సువాసన ఇచ్చే పదార్థాలు కలపడంతో శారీరక బరువు పెరగడం, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక రుగ్మతలు, తీవ్రమైన హృద్రోగ సమస్యలకు, ఏకంగా గుండె పోటు/స్ట్రోక్‌లతో అకాల మరణాలకు దారి తీస్తాయి.

మితిమీరిన చక్కరలతో తయారైన శీతలపాణీయాల విచక్షణారహిత వినియోగంతో 2వ రకం మధుమేహ రుగ్మత బారిన పడడం వాస్తవంగా జరుగుతోంది. ఇలాంటి డిజిటల్ యుగపు జీవనశైలి రుగ్మతలతో మరో మధుమేహ టైం బాంబు తీవ్ర రూపం దాల్చుతున్నది. ఫుడ్ ఇండస్ట్రీ యాజమాన్యాలు ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్‌ను తుంగలో తొక్కి 'ఈట్ రైట్ అండ్ హెల్దీ ఫుడ్' నినాదాన్ని మరిచి 'ఈట్ ఫర్ స్టైల్ అండ్ టేస్ట్' నినాదాలను హోరెత్తించడంతో యువతతో పాటు పెద్దలు, పిల్లలు కడసహితం ప్రాసెస్డ్ ఫుడ్ ప్యాకెట్ల దురలవాటుకు లోనవుతున్నారు. ఇంట్లో అమ్మ చేతి పోషకాహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, ప్రాసెస్డ్/డీప్ ఫ్రైడ్ ఆహార పొట్లాలకు దూరంగా ఉండడం లాంటి దిన చర్యలను అలవర్చుకోవాలి. అధిక దాహం, అధిక మూత్రం, అకారణంగా బరువు తగ్గడం, మూత్రంలో కాటోన్స్ చేరడం, చికాకు పెరగడం, అలసట, నీరసం, కంటి చూపు మందగించడం, పుండ్లు త్వరగా మానకపోవడం, స్పర్శ తగ్గడం, చెమట పట్టడం లాంటివి మధుమేహ రుగ్మత లక్షణాలుగా పేర్కొంటారు. మధుమేహ రుగ్మతల బాధితుల్లో కంటి జబ్బులు, గాయాలు మానకపోవడం, హార్ట్ అటాక్, స్ట్రోక్, మూత్రపిండ సమస్యలు, నాడీమండల సమస్యలు, నోటి చిగుర్ల అనారోగ్యాలు, పుండ్లు మానకపోవడంతో అవయవాల తొలగింపు, క్యాన్సర్, మానసిక జబ్బులు లాంటివి వెంటాడుతాయి. మధుమేహాన్ని నియంత్రించని యెడల ప్రాణాంతకంగా కూడా మారడం చూస్తున్నాం.ప్రాసెస్డ్ ఫుడ్ ఇండస్ట్రీలను నియంత్రించే పటిష్ట ప్రభుత్వ వ్యవస్థలను తీసుకురావడం సత్వరమే జరగాలి. ఆరోగ్యకర ఆహారం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రాసెస్డ్ ఫుడ్ ప్యాకెట్లపై వినియోగదారులకు అర్థమయ్యేలా తగు హెచ్చరికలు ముద్రించడం, అనారోగ్యకర కృత్రిమ ఆహార పదార్థాలను తయారు చేసే పరిశ్రమలను కట్టడి చేయడం లాంటి చర్యలు తీసుకోవడం తప్పనిసరి.

Printer,Publisher and owned by: OGETI BHASKARA, printed at M/S Bhaskara publications,Bhairava nagar,anantapuramu, Andhra Pradesh,Published from Dno 5/134, 7th cross, Bhairava nagar,anantapuramu,515001. State editor:ogeti BhaskaraCell :9440520683Email.bhaskar.ogeti@gmail.com R.N.I.no-APTEL16159